News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :235 | ఖమ్మం | ఆదివారం అక్టోబర్ 5, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

హైదరాబాద్ నగరంలో పెరగనున్న బస్సు ఛార్జీలు...

- ఆర్డినరీ బస్సుల్లో 3వ స్టాప్ వరకు రూ. 5 పెంపు
- 4 స్టాపుల తర్వాత ఛార్జీ రూ. 10 పెంపు
- డీలక్స్, ఏసీ బస్సుల్లో మొదటి స్టాప్ వరకు రూ. 5, రెండో స్టాప్ నుంచి రూ.10 పెంచాలని నిర్ణయం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) బస్సు ఛార్జీలను సవరించనుంది. భాగ్యనగరం పరిధిలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీలను పెంచాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఆర్డినరీ బస్సుల్లో మొదటి స్టాప్ నుంచి మూడు స్టాపుల వరకు ఛార్జీని రూ. 5, నాలుగు స్టాపుల తర్వాత ఛార్జీని రూ. 10 వరకు పెంచనున్నారు. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టాప్ వరకు రూ. 5, రెండో స్టాప్ నుంచి రూ.10 వరకు ఛార్జీలను పెంచాలని సంస్థ నిర్ణయించింది. పెరిగిన ధరలు అక్టోబర్ 6వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం విదితమే. హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల డీజిల్ బస్సుల స్థానంలో రాబోయే రెండేళ్లలో 2,800 ఎలక్ట్రిక్ బస్సులను దశల వారీగా ప్రవేశపెట్టాలని సంస్థ భావిస్తోంది. ఇందుకోసం మరో పది డిపోలను అదనంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం 10 ఛార్జింగ్ స్టేషన్లు అవసరమవుతాయని అధికారులు చెబుతున్నారు. డిపోలు, ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, వాటి నిర్వహణ కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ఛార్జీలను సవరించాల్సి వస్తోందని, ఇందుకు ప్రజలు సహకరించాలని టీజీఎస్ఆర్టీసీ ఒక ప్రకటనలో తెలిపింది.

జూబ్లీహిల్స్ బరిలో జయసుధ?

టికెట్ ఆశిస్తున్న కీర్తిరెడ్డి, లంకల్ దీపక్ రెడ్డి

సెలెక్షన్ కమిటీని నియమించిన బీజేపీ స్టేట్ చీఫ్

2న జయసుధతో రాంచందర్ రావు భేటీ

ఆమెతో పోటీ చేయించేందుకేనని ప్రచారం

అమెరికాలో దుండగుడి కాల్పుల్లో హైదరాబాద్ విద్యార్థి మృతి

- అమెరికాలో ప్రజ్వరిల్లిన తుపాకీ సంస్కృతి
- ఉదయం డాలస్ నగరంలో కాల్పుల ఘటన
- ప్రాణాలు కోల్పోయిన చంద్రశేఖర్
- చంద్రశేఖర్ స్వస్థలం హైదరాబాదులోని ఎల్బీనగర్
- బీడీఎస్ అనంతరం ఉన్నత చదువుల కోసం అమెరికా పయనం

ఓట్ల చోరీకి వ్యతిరేకంగా.. గ్రామానికి వంద సంతకాల సేకరణ

పార్టీ శ్రేణులకు మహేశ్‌కుమార్‌గౌడ్ సూచన

ఎన్నికల్లో నెగ్గడానికి భాజపా ఓట్ల చోరీకి పాల్పడిందని, దానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి వంద మంది నుంచి సంతకాలను సేకరించాలని కాంగ్రెస్ శ్రేణులకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంపై శనివారం ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన పార్టీ నేతలతో ఆన్‌లైన్‌లో సమావేశమయ్యారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ అనుబంధ సంఘాల చైర్మన్లు, పీసీసీ కార్యవర్గ సభ్యులు, అధికార ప్రతినిధులు,

నక్సల్స్‌తో చర్చల్లేవ్ లొంగిపోండి

అమిత్ షా హెచ్చరిక

- మావోయిస్టులతో చర్చలకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేవన్న అమిత్ షా
- లొంగిపోతారా లేక కూంబింగ్ ఎదుర్కొంటారా అంటూ వ్యాఖ్యలు
- నక్సలిజం నిర్మూలనకు 2026 మార్చి 31 డెడ్‌లైన్ అని వెల్లడి
- గ్రామాలను నక్సల్ ఫ్రీ చేస్తే కోటి రూపాయల అభివృద్ధి నిధులు
- గడిచిన నెలలోనే 500 మంది మావోయిస్టుల లొంగుబాటు

జగదల్పూర్: నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చు కోవాలని సూచించారు. బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యల కైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు.

వివరాలు 2లో..

మన ఆర్థిక పరిస్థితి పటిష్ఠం నిర్మలా సీతారామన్

న్యూ దిల్లీ: ప్రపంచ వ్యాప్తంగా పలు ఆటుపోట్లున్నప్పటికీ మన ఆర్థిక వ్యవస్థకు ఎలాంటి ఢోకా లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసా ఇచ్చారు. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు స్థిరీకరణ శక్తిలా మారిందన్నారు. గత పదేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన చర్యలతో మన ఆర్థిక వ్యవస్థ ఎలాంటి సవాళ్లనైనా తట్టుకునే స్థితికి చేరిందన్నారు. దిల్లీలో జరుగుతున్న 'కౌటిల్య ఎకనామిక్ కాన్క్లేవ్, 2025' సదస్సులో సీతారామన్

వివరాలు 2లో..

ఆర్ఆర్ఆర్ భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం

చిట్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రాంతీయ వలయ రహదారి(ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ ఇంకా పూర్తి కాలేదని, కేంద్రానికి పంపింది సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) మాత్రమేనని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలైన్‌మెంట్ పూర్తయినట్లు, రైతులు భూములు కోల్పోతున్నట్లు

వివరాలు 2లో..

చలాన్లపై నిర్లక్ష్యం చెల్లదిక

- ఐదుకి మించి ఉంటే లైసెన్సు రద్దు!
- 45 రోజుల్లోగా చెల్లించకపోతే వాహనం స్వాధీనానికి అవకాశం
- కేంద్ర రవాణా ముసాయిదా ప్రకటన విడుదల

వివరాలు 2లో..

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల విషయంలో నిర్లక్ష్యంవహిస్తే ఇకపై తగిన మూల్యం చెల్లించక తప్పదు. చలాన్ పడితే.. పోలీసులు ఆపినప్పుడు చూద్దాంలే అనుకుంటే కుదరదు. ఇక నుంచి 45 రోజుల్లోగా కట్టేయాలి లేదా మీ తప్పేమీ లేకుంటే అప్పీల్ చేసుకోవాలి. అంతకుమించి ఆలస్యం చేస్తే... మీ బండిని అధికారులు స్వాధీనం చేసుకోవచ్చు.. డ్రైవింగ్ లైసెన్సు రెన్యువల్ కాకపోవచ్చు.. ఐదుకి మించి చలాన్లు ఉంటే ఏకంగా లైసెన్సే రద్దవ్వచ్చు. సెంట్రల్ మోటారు వెహికిల్స్ రూల్స్-1989లో కేంద్ర రవాణాశాఖ ఈ కీలక సవరణలను ప్రతిపాదించింది. గతంలో చలాన్లపై చర్యల అంశం

చిన్నారులను బలితీసుకుంటున్న కోల్డ్ రిఫ్ సిరప్.. తమిళనాడులో బ్యాన్..

అదే బాటలో ఇతర రాష్ట్రాలు

- రాజస్తాన్, మధ్యప్రదేశ్లో దగ్గు మందు తాగిన చిన్నారుల మృతి
- ఫార్మా కంపెనీలో రెండు రోజుల పాటు తనిఖీలు
- శాంపిల్స్ సేకరించిన అధికారులు

చెన్నై: దగ్గు మందు కోల్డ్ రిఫ్ సిరప్ ను తమిళనాడు ప్రభుత్వం నిషేధించింది. అక్టోబరు 1 నుంచి ఈ నిషేధం అమలులోకి వచ్చినట్లు ఆ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్

వివరాలు 2లో..

స్వరం మారుతోంది

వాతావరణంలో మార్పులు, ఇన్ఫెక్షన్లతో గొంతులో గరగర

చాలామందికి జలుబు, దగ్గు.. ఆపై మారుతున్న మాట

జలుబు, దగ్గు, గొంతునొప్పి లాంటి సమస్యలతో ఎక్కువ మంది బాధపడుతున్నారు. స్వరపేటిక వాపు, గొంతు గరగర, బొంగురుపోవడం, తడారడం.. గొంతులో నొప్పి, ఆహారం మింగలేని పరిస్థితి ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు ఇంట్లో చిట్కాలతో కొంతమేర ఉపశమనం పొందే వీలున్నా.. నాలుగైదు రోజుల్లో పరిస్థితి కుదుటపడకపోతే వైద్యులను సంప్రదించడం మేలని నిపుణులు చెబుతున్నారు.

సమస్యకు కారణం ఇదే

వర్షాలకు తడిసినా, చల్లని వాతావరణంలో తిరిగినా రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారిలో ఇన్ఫెక్షన్లు తలెత్తుతాయి.

దుమ్ము, ధూళి, కాలుష్య ఉద్గారాల ప్రభావంతో ఎలర్జీతో పొడిదగ్గు, గొంతు నొప్పి మొదలవుతాయి.

జీర్ణవ్యవస్థలో లోపాల వల్ల కడుపులోని యాసిడ్ గొంతులోకి వచ్చి గరగర, గొంతు బొంగురుగా మారే అవకాశమూ ఉంది.

ఇలా చేయడం మేలు

విటమిన్-సి పుష్కలంగా ఉన్న నారింజ, బొప్పాయి, నిమ్మ, కివీ లాంటి పండ్లు రోజువారీ ఆహారంలో తీసుకోవడం మేలు. టమాటా, ద్రాక్ష, అరటి, క్యారెట్, ఉల్లి లాంటి పదార్థాల్లోని యాంటీ ఆక్సిడెంట్లు ఎలర్జీ తగ్గించడంలో ఉపకరిస్తాయి.

గ్లాసు గోరువెచ్చని నీటిలో అరచెంచా ఉప్పువేసి కలిపి.. తరచూ పుక్కిలిస్తే ఉపశమనం పొందే వీలుంది. ఇందులోని యాంటీ మైక్రోబయల్ ప్రభావం వల్ల ఇన్ఫెక్షన్ వ్యాప్తి తగ్గుతుంది.

తేనెలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు గొంతు వాపును తగ్గిస్తాయి. అల్లం టీ, గ్రీన్ టీ, తేనె, తులసిరసంతో తీసుకుంటే ఉపశమనం.

గ్రీన్ టీలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటోన్యూట్రియంట్లు, యాంటీ ఎలర్జిటిక్ ఏజెంట్లు ఎలర్జీని తగ్గిస్తాయి.

శరీరంలో నీటిశాతం తగ్గినా గొంతుపై ప్రభావం పడే అవకాశం ఉంది. అందుకే రోజుకు 7-8 గ్లాసుల నీళ్లు తాగాలి.

చల్లటి వాతావరణం, శీతల పానీయాలు, ధూమపానం, మద్యానికి దూరంగా ఉండాలి. కారం, పులుపు, మసాలా ఆహారాలు తగ్గించాలి.

జాగ్రత్తలతో ఉపశమనం

వర్షంలో తడిసినా, ఉదయాన్నే బయటకు వెళ్లినా వాతావరణ ప్రభావం శరీరంపై పడుతుంది. వర్షాకాలంలో కలుషిత జలాలతోనూ ఇన్ఫెక్షన్లు వస్తాయి. పిల్లలు, పెద్దలు, మధుమేహ పీడితులు, క్యాన్సర్ మందులు వాడుతున్నవారూ త్వరగా ప్రభావితం అవుతారు. ఓపీకి 30% వరకు ఈ తరహా కేసులు వస్తున్నాయి. రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్-సి ఉన్న పండ్లు తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీళ్లు తాగాలి. బయట ఆహారం తీసుకోవడం మానేయాలి.

ఒక్క పురుగు... రూ.75 లక్షలు

'ఏంటీ... ఒక్క పురుగు ఖరీదు 75లక్షలా' అని ఆశ్చర్యంగా ఉందా? అవును, ఈ పురుగు అసలు పేరుతో కంటే '75 లక్షల కీటకం'గానే మన దేశంలో ప్రసిద్ధి! ఆ డబ్బుతో రెండు, మూడు కొత్త కార్లని అవలీలగా కొనుక్కోవచ్చు, అయినా ఓ పురుగు ఎందుకంత ఖరీదో అనుకుంటున్నారు కదా! ఈ కీటకం ఇంత ఖరీదు పలకడానికి కారణం ప్రపంచవ్యాప్తంగా దానికున్న డిమాండే. జపాన్, యూరప్ దేశాల్లో చాలామంది ఈ కీటకాన్ని అదృష్టానికి చిహ్నంగా భావిస్తారు. చీమలూ, తేళ్లకున్నట్టుగా వీటికి ముందు భాగంలో కొండేల్లాంటివి ఉంటాయి. వాటితో ఫైటింగ్స్ కూడా చేసుకుంటాయి. జపాన్‌లో వీటికోసం టోర్నమెంట్లు కూడా నిర్వహిస్తుంటారట. ఇవన్నీ పక్కన పెడితే పర్యావరణంలోనూ వీటి పాత్ర కీలకం. కానీ అడవులు తగ్గి ఈ కీటకాలు అంతరించి పోవడంతో అటు శాస్త్రవేత్తలతో సహా... వీటి సేకరణపట్ల ఆసక్తి చూపించే 'కలెక్టర్లూ' ఎంత ఖర్చైనా పెట్టి కొనడానికి ముందుకొస్తున్నారట. మనదేశంలోనూ అసోం, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌ల్లో దొరుకుతుందీ కీటకం. అక్కడి రైతులకు ఇవి దొరికితే పండగేనట. ఇంతకీ దీని అసలు పేరేంటో చెప్పనేలేదు కదూ! 'బార్‌సింగా కీడా'... అంటే పొడవాటి కొండేలున్న కీటకం అని అర్థం. ఇంగ్లిష్‌లో స్టాగ్ బీటల్ అంటారు.

జూబ్లీహిల్స్ బరిలో జయసుధ? టికెట్ ఆశిస్తున్న కీర్తిరెడ్డి, లంకల్ దీపక్ రెడ్డి

హైదరాబాద్: బీజేపీ జూబ్లీహిల్స్ అభ్యర్థిగా సినీనటి, మాజీ ఎమ్మెల్యే జయసుధను బరిలో దించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని తెలుస్తోంది. ఆమె గతంలో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆమె బీజేపీలో చేరారు. ఇటీవల ఆమెతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు భేటీ అయ్యారు. ప్రత్యేకంగా ఆమె ఇంటికి వెళ్లి కలిశారు. దీంతో వీరి భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ స్థానం నుంచి కీర్తి రెడ్డి టికెట్ ఆశిస్తు న్నారు. వీరితో పాటు గతంలో పోటీ చేసి ఓడిపోయిన లంకల దీపక్ రెడ్డి సైతం మరోమారు బరిలోకి దిగేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ ముగ్గురిలో ఒకరిని ఫైనల్ చేసేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఒక కమిటీని వేశారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ఎం. ధర్మా రావు, నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ పోతుగంటి రాములు, బీజేపీ సీనియర్ నాయకుడు, న్యాయవాది కోమల ఆంజనేయులు సభ్యులుగా ఉన్నారు.

స్థానిక బీజేపీ నాయకుల నుంచి అభిప్రాయాలు తీసుకోవడం, పరిస్థితులను బేరీజు వేసి పార్టీ అభ్యర్థి ఎవరైతే విజయం సాధిస్తామనే విషయాన్ని పార్టీకి ఈ త్రీమన్ కమిటీ నివేదించనుంది. కమిటీ సూచనల మేరకు టికెట్ కేటాయించే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ లో గెలుపే లక్ష్యంగా పార్టీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు స్థానిక నాయకులు, బూత్ లెవల్ కమిటీలతో సమావేశమయ్యారు. గ్రౌండ్ రియాలిటీని తెలుసుకున్నారు. అనుసరించా ల్సిన వ్యూహంపైనా చర్చించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం, సికింద్రాబాద్ పార్లమెంటుని యోజకవర్గం పరిధిలో ఉంది. ఆయన ఎవరికి మొగ్గు చూపితే వారికే టికెట్ వస్తుందనే టాక్ బలంగా వినిపిస్తోంది. ఆయన సూచన మేరకే రాంచందర్ రావు జయసుధతో భేటీ అయినట్టు తెలుస్తోంది. పోటీ చేసేందుకు ఆ జయసుధ అంగీకరించారా..? రాంచందర్ రావు, జయసుధ మధ్య ఎలాంటి చర్చ జరిగిందనేది హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రచారం ప్రారంభించింది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత, ఆమె కూతుళ్లు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ముగ్గురు మంత్రులను ఇన్చార్జిలుగా నియమించింది. వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు నిత్యం బస్తీల్లో తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. ఈ మేరకు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు కూడా చేస్తున్నారు. బీజేపీ నుంచి టికెట్ కాశిస్తున్న కీర్తి రెడ్డి, లంకల దీపక్ రెడ్డి సైతం జోరుగా ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థి ఎవరనేది తేలితే ప్రచారం మరింత ఊపందుకునే అవకాశం ఉంది.

నక్సల్స్‌తో చర్చల్లేవ్ లొంగిపోండి

మొదటి పేజీ తరువాయి

వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్ లోనూ, అటు కేంద్రం లోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం అని అమిత్ షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్ షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రం లోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశం లోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచం లోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

అమెరికాలో దుండగుడి కాల్పుల్లో

హైదరాబాద్ విద్యార్థి మృతి

- మొదటి పేజీ తరువాయి

అమెరికాలో తుపాకీ సంస్కృతి మరోసారి పడగవిప్పింది. ఓ దుండగుడు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో హైదరాబాద్ విద్యార్థి పోలే చంద్రశేఖర్ మృతి చెందాడు. చంద్రశేఖర్ స్వస్థలం హైదరాబాద్ లోని ఎల్బీనగర్. బీడీఎస్ అనంతరం ఉన్నత చదువుల కోసం అతడు అమెరికా వెళ్లాడు. డాలస్ నగరంలో ఉదయం జరిగిన ఈ కాల్పుల ఘటనలో అతడు ప్రాణాలు కోల్పోయాడు. చంద్రశేఖర్ ఓ పెట్రోల్ బంకులో పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్నాడు. పెట్రోల్ కోసం వచ్చిన ఓ వ్యక్తి కాల్పులు జరపడంతో చంద్రశేఖర్ మృతి చెందాడు.

దాంతో హైదరాబాద్ లోని అతడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. చంద్రశేఖర్ మరణవార్త విని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. చంద్రశేఖర్ మృతదేహాన్ని భారత్ కు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఓట్ల చోరీకి వ్యతిరేకంగా.. గ్రామానికి

వంద సంతకాల సేకరణ

- మొదటి పేజీ తరువాయి

జిల్లా ఇన్‌ఛార్జులు సమావేశంలో పాల్గొన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ "దేశంలో పెద్దఎత్తున ఓట్ల చోరీకి పాల్పడి కేంద్రంలో భాజపా మూడోసారి అధికారంలోకి వచ్చింది. ఎన్నికల కమిషన్ భాజపాకు అనుబంధ సంఘంలా పనిచేస్తోంది. రాహుల్‌గాంధీ ఓటు చోరీ జరిగిన తీరును వివరిస్తూ అన్ని రకాల ఆధారాలను చూపించినా కూడా ఈసీ నుంచి ఎలాంటి స్పందన లేదు. ఇకనుంచి భాజపా ఎలా ఓటు చోరీ చేసిందో ప్రజలకు పార్టీ నేతలు వివరించాలి" అని పేర్కొన్నారు. మీనాక్షి మాట్లాడుతూ.. సంతకాల సేకరణ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అక్టోబరు 15 నాటికి సంతకాల సేకరణ పూర్తిచేసి ఏఐసీసీకి పంపాలని స్పష్టం చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుని దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

చిన్నారులను బలితీసుకుంటున్న కోల్డ్ రిఫ్ సిరప్.. తమిళనాడులో బ్యాన్..

మొదటి పేజీ తరువాయి

విభాగం అధికారులు స్పష్టం చేశారు. రాజస్తాన్, మధ్యప్రదేశ్ లలో ఈ సిరప్ తాగిన 11 మంది పిల్లలు మృత్యువాత పడ్డారన్న సమాచారంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. కంచిపురం జిల్లా సమీపంలోని ఫార్మా తయారీ కంపెనీలో రెండు రోజుల పాటు అధికారులు తనిఖీలు నిర్వహించారు. శాంపిల్స్ సేకరించారు. డైథిలీన్ గ్లైకాల్ అనే కెమికల్ ఉనికిని పరీక్షించేందుకు నమూనాలను ప్రభుత్వ ల్యాబ్ కు పంపనున్నారు. తమ వద్ద తయారయ్యే మందులను మధ్యప్రదేశ్, రాజ స్తాన్, పాండిచ్చేరీలకు సప్లై చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. శిశు మరణాలతో రెండేళ్లలోపు పిల్లలకు దగ్గు, జలుబు మందులను సూచించకూడదని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఒక అడ్వైజరీ జారీ చేసింది.

చలాన్లపై నిర్లక్ష్యం చెల్లదిక

- మొదటి పేజీ తరువాయి

సవివరంగా లేకపోవడంతో కొత్తగా పలు కఠిన నిబంధనల్ని కేంద్ర రవాణాశాఖ తీసుకొచ్చింది. ఈ మేరకు డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫికేషన్‌ను తాజాగా విడుదల చేసింది. చలాన్ల జారీ, చెల్లింపు, అప్పీల్ చేయడం వంటి అంశాలను డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్ ఆధారంగా వేగవంతం చేయాలని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారుకు సంబంధిత అధికారులు మూడురోజుల్లోగా ఎలక్ట్రానిక్ రూపంలో నోటీసు జారీ చేయాలని, ఫిజికల్ రూపంలో 15 రోజుల్లోగా నోటీసు పంపాలని స్పష్టం చేసింది.

అభ్యంతరాల స్వీకరణ

ముసాయిదా నిబంధనలపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే దిల్లీలో రహదారి రవాణా మంత్రిత్వశాఖలోని అదనపు కార్యదర్శికి పంపవచ్చని కేంద్రం స్పష్టం చేసింది. comments-morth@gov.in కు ఈ-మెయిల్ కూడా చేయొచ్చని తెలిపింది.

కొత్తగా ప్రతిపాదించిన రూల్స్ ప్రకారం..

ఎంవీ(మోటారు వెహికిల్) యాక్టు కింద ఒక వాహనంపై ఐదు, అంతకంటే ఎక్కువ చలాన్లు జారీ అయితే డ్రైవింగ్ లైసెన్సును సంబంధిత అథార్టీ సస్పెండ్ చేయొచ్చు. ఇప్పటికే ఉన్న నిబంధనలూ కొనసాగుతాయి.

ప్రస్తుతం 90 రోజుల్లోగా చలాన్ కట్టాలి. కొత్త నిబంధనల్లో చలాన్ చెల్లింపు గడువును 45 రోజులకు తగ్గించారు.

ఆలస్యం చేస్తే.. ఆ వాహనంపై రవాణాశాఖ ఎలాంటి లావాదేవీలను అనుమతించదు. దీనివల్ల దానిని ఎవరికీ విక్రయించలేరు. లైసెన్సులో చిరునామా, పేరు మార్పుతోపాటు రెన్యువల్ కూడా కుదరదు.

చలాన్ కట్టకపోతే వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు ఉంటుంది. ప్రస్తుతం చలాన్లు వాహన యజమాని పేరుతో జారీ అవుతున్నాయి. ఇకపై ఆ సమయంలో యజమాని వాహనం నడపలేదని నిరూపిస్తే.. డ్రైవింగ్ చేసిన వ్యక్తిని బాధ్యుడిని చేస్తారు.

ఆర్ఆర్ఆర్ భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను నమ్మి ఎవరూ ఆందోళన చెందొద్దని సూచించారు. శనివారం నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తిలో భూనిర్వాసిత రైతులతో మాట్లాడుతూ... "వచ్చే డిసెంబరు వరకు ఎలైన్‌మెంట్ పూర్తి చేసి, మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రితో చర్చించి రైతులకు న్యాయం చేస్తాం. భూములు కోల్పోతున్న వారితో గ్రామసభలు ఏర్పాటు చేసి వారిని ఒప్పించిన తర్వాతే పనులు ప్రారంభిస్తాం. ఎలైన్‌మెంట్ ప్రకారం రోడ్డు పనుల్లో పెద్ద పరిశ్రమలు వచ్చినా, రాజకీయ నాయకుల భూములొచ్చినా ఎలాంటి మార్పు ఉండదు. చౌటుప్పల్‌లోని ఓ ఫార్మా పరిశ్రమ కోసం ఎలైన్‌మెంట్ మారుస్తున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవం. ఆర్ఆర్ఆర్ విషయంలో రైతులతో, రాజకీయ నాయకులతో మాట్లాడడానికి

నేనెప్పుడూ సిద్ధంగా ఉంటాను. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని 2022లోనే ఆరు వరుసలుగా చేయాలని ప్రతిపాదనలు ఉన్నా గుత్తేదారు సంస్థ పనులు చేయకపోవడంతో అగ్రిమెంట్ రద్దయింది. డిసెంబరు వరకు ఈ రహదారిని ఆరు వరుసలుగా నిర్మించేందుకు టెండర్‌లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభిస్తాం" అని కోమటిరెడ్డి చెప్పారు.

మన ఆర్థిక పరిస్థితి పటిష్ఠం నిర్మలా సీతారామన్

మొదటి పేజీ తరువాయి

ఈ వ్యాఖ్యలు చేశారు. దేశీయ వినియోగం, పెట్టుబడులే మన ఆర్థిక వ్యవస్థకు శ్రీరామరక్షగా మారాయన్నారు. పలు సానుకూల అంశాలున్నా ఎలాంటి అలసత్వానికి తావు లేదని హెచ్చరించారు. ఆర్థిక ఆంక్షలు, సుంకా లు, పెరుగుతున్న అంతర్జాతీయ ఉద్రిక్తతలు అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలను మార్చివేస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆమె గతంలో ఎన్నడూ లేని అనిశ్చితి, ఆటుపోట్ల యుగమని ఆమె అభివర్ణించారు.

ప్రైవేటు పెట్టుబడులు: పెరుగుతున్న వ్యాపారావకాశాలతో ప్రైవేటు రంగం పెట్టుబడుల పై దృష్టి కేంద్రీకరించిందని, ముఖ్యంగా ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీ పీ) ప్రాజెక్టులపై ౄరఆసక్తి చూపిస్తోందని చెప్పారు. గత ఐదేళ్లలో తమ ప్రభుత్వం ఏటికేటికీ ప్రభుత్వ మూల ధన పెట్టుబడులను పెంచుకుంటూ పోతున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.11.21 లక్షల కోట్ల ప్రభుత్వ పెట్టుబడుల లక్ష్యానికి కట్టుబడి ఉన్నట్టు తెలిపారు.

సభా స్థలాన్ని పరిశీలించిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి :తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆర్థిక %డ%విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో.. కాంగ్రెస్ పార్టీలోకి సోమవారం అనగా 06-10-2025 న సాయంత్రం చింతకాని మెయిన్ సెంటర్ నందు జరగబోయే బహిరంగ సభలో..చింతకాని బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య మరియు వారి అనుచరులు చేరనున్నారు . ఆసభ స్థలాన్ని పరిశీలించిన మండల కాంగ్రెస్ నాయకత్వం

ఈ కార్యక్రమంలో.... మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ %డ% మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు%డ% ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, జిల్లా ఆత్మ కమిటీ అడ్వైజర్ %డ% మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు,మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్%డ% మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, పెంట్యాల పుల్లయ్య, చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ నెంబర్ దేశబోయిన వెంకటేశ్వర్లు, గుర్రం రమేష్, తదితరులు పరిశీలించారు.

గడ్డల గణేష్ అనుమానాస్పదంగా మృతి.

- నేరస్తులను పట్టుకొని కఠిన శిక్ష విధించాలని ఇరువు వర్గాల కుటుంబ సభ్యులు మీడియా ద్వారా కోరినారు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 4. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పెల్లి గ్రామ పరిసర ప్రాంతం ఎర్ర కాలువ గ్రామంలో గడ్డాల గణేష్ యాదవ్ అనుమానస్పదంగా మరణించినారని వారి కుటుంబ సభ్యులు అన్నదమ్ములు అక్క వారి తల్లి బంధువులు మీడియాతో మాట్లాడినారు.

గణేష్ ఏ విధంగా చనిపోయినారు మాకు ఇంకా అర్థం అవ్వట్లేదని దసరా పండుగ రోజు అత్తగారింటికి పోయి వస్తానని వెళ్లి నైటు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ ఉన్నాదని.

మరుసటి రోజు హైదరాబాదులో ఆయన పనిచేసే ప్రాంతం లో ఉంటున్న నివాసంలో ఉరి వేసుకున్నట్టు వారి స్నేహితులు గడ్డాల గణేష్ అన్నకు ఫోన్ ద్వారా చెప్పడంతో వారు ఆందోళనతో బయలుదేరినారని.

గణేష్ యాదవ్ మరణానికి కారణం వారిని చట్టపరంగా దర్యాప్తు చేసి వారిపై చర్య తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసినామని

మాట్లాడినారు.

గడ్డాల గణేష్ యాదవ్ వారి అత్తగారి ఊరు అప్పిరెడ్డిపల్లి వారి బంధువులు వారి కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ.

పండుగ రోజు మా ఇంటికి వచ్చి గొడవ పెట్టుకుని వెళ్ళినారని తర్వాత మల్లిగంట తర్వాత స్నేహితులతో వచ్చి గొడవ పెట్టుకొని మా అమ్మను కొట్టి వెళ్ళినారని.

గొడవ విషయం వారి కుటుంబ సభ్యులకు ఫోను ద్వారా తెలిపినామని.

అతను రాత్రి కి ఎక్కడికి వెళ్లారు మాకు తెలవదని ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ గా ఉన్నదని.

రాత్రికి వరకు మాకు అర్థం కాలేదనీ మరుసటి రోజు వారి కుటుంబ సభ్యుల ఫోన్ వాట్సాప్ ద్వారా ఉరి వేసుకొని మరణించినారు అనే సంఘటన మాకు వాట్సాప్ ద్వారా తెలిసిందని మాకు ఆయన మరణానికి ఎలాంటి సంబంధం లేదు అని ఆయన మరణం ఎలా జరిగిందో మాకు కూడా క్లారిటీ ఇంకా రాలేదని.

పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసినామని దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవాలని కోరినామని. మీడియా ద్వారా మాట్లాడినారు.

డిపార్ట్మెంట్ ఇరు కుటుంబాలకు మధ్య గొడవ జరగకుండా సర్ది చెప్పి చట్టపరమైన దర్యాప్తు ఉంటుందని దోషులను పట్టుకుంటామని వారికి హామీ ఇచ్చినారు.

ఈ కార్యక్రమంలో బంధువులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ కు ఒడిబియ్యం సమర్పణ.

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి: మండలపరిధిలోని నాగులవంచఎన్ఎస్పిక్వార్టర్సోకనకదుర్గమ్మకుమహిళాభక్తులుఒడిబియ్యాన్నిసమర్పించారు. కార్యక్రమంలో పురోహితులు రాళ్ల బండి వెంకటరమణ శాస్త్రి, అరుణ శాస్త్రి మరియుపెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని సిర్గాపూర్ మండలం ఖాజాపూర్ గ్రామంలో పండుగ పూట తప్పని నీటి తిప్పలు...

అక్టోబర్ 04 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.ప్రభుత్వాలు ఎంత అభివృద్ధి చేసినట్లు చెప్పుకున్న కొన్ని కొన్ని సార్లు కనీస వసతులు కల్పించలేక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గ్రామాల్లో ప్రత్యేక పాలన సమయంలో కొందరు అధికారులు తీరు తో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. వివరాల్లోకి వెళ్తే సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామంలో గత వారం రోజుల నుండి మిషన్ భగీరథ అదే విధంగా గ్రామంలో చెడిపోయిన మోటార్లను గత కొద్ది నెలల నుండి రిపేరు చేయించలేక నీటి ఎద్దడి నెలకొంది. గ్రామస్తులు పెద్ద ఎత్తున నిరసన చేపడుతున్నప్పటికీ గ్రామ కార్యదర్శి మండల ఎంపీడీవో ఇతర అధికారులు సైతం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ యువకులు, ప్రజలు వాపోతున్నారు. పండుగ పూట వలస వెళ్లిన ఇతర ప్రాంతాల నుండి పట్నం నుండి ఊర్లోకి తిరిగి వస్తే కనీసం త్రాగేందుకు గుక్కెడు నీళ్లు లేక వసులు పడుతున్నామని దగ్గర్లోని పొలాల నుండి ట్రాక్టర్లు ఉన్నవారు ట్రాక్టర్లలో అదేవిధంగా బండ్లు ఉన్నవారు బండ్లపై నీరు మోస్తూ వేటు న్యూస్ కి కనిపించడం జరిగింది. గ్రామ కార్యదర్శి ని సంప్రదించగా ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి గ్రామపంచాయతీలో ఎటువంటి డబ్బులు లేవు అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వర్కర్లతో చేయిస్తే దానికి సరిపడా డబ్బులు ఏమైనా వేసుకొని రిపేరు చేసి నేటి ఎద్దడిని నివారించుకుంటామని ప్రజలు చెప్పిన ఆయన స్పందించక పొగా నిర్లక్షపు సమాధానాలు చెబుతూ దాటవేస్తున్నట్లు వాపోయారు.

మహిళలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తూ గ్రామాల్లో పారిశుధ్యం వీధిలైట్లు సైతం అమర్చకపోవడంతో ఇళ్లల్లోకి కీటకాలు, పాములు వచ్చి తమని ఇబ్బంది పెడుతున్నాయని అధికారులు చేయి దులుపు చర్యగా అక్కడక్కడ రోడ్డు వైపు మాత్రమే వీధిలైట్లను అమర్చి కాలం వెళ్లదీశారని అసహనం వ్యక్తం చేశారు. గ్రామంలో పెద్ద పెద్ద నాయకులు ప్రగల్భాలు పలికే నాయకులు ఉన్నప్పటికీ తమ కష్టాలను వారు హాస్యస్పదం చేస్తున్నట్లు మీడియా ముందు గోడు వెల్లబోసుకున్నారు. పండుగ రోజైనా నీటి వసతి కల్పించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సబ్ కలెక్టర్ గారికి విన్నవించాలని అనుకున్నప్పటికీ ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ దురుసుగా మాట్లాడుతున్నట్లు తెలిపారు. ఇటువంటి పరిస్థితి తీసుకువచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు గ్రామపంచాయతీ సిబ్బంది సైతం ఇతర గ్రామాల్లో పండుగనాటికి జీతాలు ఇచ్చినప్పటికీ మాకు ఇంకా కార్యదర్శి గారు ఇవ్వలేదని వాపోయారు. పలువురు మహిళా సంఘ సభ్యులు మాట్లాడుతూ అధికారుల తీరు పై విసుగు చెంది గ్రామపంచాయతీ యువకులతో పాటు రేపు పెద్ద ఎత్తున ఖాళీ బిందెలతో నిరసన చేపట్టనున్నట్లు వారు హెచ్చరించారు.

శ్రద్ధాంజలి కార్యక్రమం

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.ఈరోజు మత్కేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నర్సింశెట్టి చలమయ్య సతీమణి నర్సింశెట్టి రంగమ్మ స్వర్గస్తులైన సందర్భంలో, వారి దశదిన కార్యక్రమం ఈరోజు (శనివారం) జరిగింది.

ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క సతీమణి శ్రీమతి నందిని విక్రమార్క పాల్గొన్నారు, కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, బందెల నాగర్జున, కూరపాటి కిషోర్, పెంట్యాల పుల్లయ్య, నన్నకు శ్రీనివాసరావు, నెల్లూరు కోటీశ్వరావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచం కోటేశ్వరావు, బోల్లికొండ రామారావు, వలమల రామారావు పాల్గొన్నారు

కోలేటి చిత్రపటానికి నివాళులు.

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కోలేటి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ ఛైర్మెన్ అంబటి వెంకటేశ్వరరావు ,ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం వెంకటేశ్వరరావు, కోలేటి పెద్ద బ్రహ్మం ,గ్రామ పెద్దలు తోటకూరి వెంకట నరసయ్య,ఆలస్యం రవి,రౌతు అప్పారావు,ఆలస్యం శ్రీనివాసరావు,నెల్లూరి రమేష్,ఆలస్యం శంకర్,అంబటి రవి,కోలేటి పురుషోత్తం,కోలేటి హనుమంతరావు పాల్గొన్నారు.

స్థానిక సంస్థ ఎన్నికల విస్తృతస్థాయి సమావేశం.

- విశిష్ట అతిథులు మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి.
- స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిసి సత్తా చాటాలి.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 04:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి సారధ్యంలో..

స్థానిక సంస్థల ఎన్నికల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.

బీఆర్ఎస్ పార్టీ రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు సన్నద్ధం కావాలని మాజీ శాసన సభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు గ్రామ స్థాయి నుండి నాయకులు కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

జడ్పిటిసి ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించే దిశగా నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పైళ్లరాజా వర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మహ్మద్ అప్రోజ్,పిఎసిఎస్ అధ్యక్షులు సురకంటి వెంకట్ రెడ్డి, మాజీ మత్స్యగిరిగుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ రైతు సమన్వయసమితి అధ్యక్షురాలు పడమటి మమతా నరేందర్ రెడ్డి, పల్సం రమేష్ గౌడ్, డేగల పాండు, కొమురెల్లి సంజీవరెడ్డి, మండల నాయకులు కీసరి రామిరెడ్డి కాసుల కృష్ణ గౌడ్ గందమల్ల దానయ్య బొడ్డుపల్లి కృష్ణ గంధమల్ల మల్ల గోపాల్ బాలగోని నరసింహ బొడిగ లింగస్వామి గందమల్ల బ్రహ్మయ్య పబ్బు నరసింహ మునుకుంట్ల రమేష్ నోముల మల్లేష్ , కళ్లెం మారయ్య, జోగు అంజయ్య, పైళ్ల మల్లారెడ్డి, మొగిలిపాక రమేష్ , కాసుల కృష్ణ,బల్గురి నరేష్ రెడ్డి, పల్సం రాజు, మన్యం ప్రకాష్ రెడ్డి, జక్క శంకర్ రెడ్డి, బోడిగే లింగస్వామి, పోలేపాక సత్యనారాయణ శ్రీశైలం,పల్లెర్ల రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు

గిరిజన ఎస్టి ప్రాంతాలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, జడ్పీ చైర్ పర్సన్ స్థానాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి

- ఏజెన్సీ ప్రాంతాలలో పెసా చట్టం ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలి.
- చీఫ్ ఎలక్షన్ కమిషన్ మరియు సి ఎస్ లకు అత్యవసర నోటీసులు జారీ చేయాలని
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గారిని కోరిన
- బోడ రమేష్ నాయక్
- లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ కన్వీనర్
- (లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్)

సి కె న్యూస్ ప్రతినిధి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ నివాసం గూడూరు మండలం మచ్చర్ల లో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్టీలకు జరుగుతున్న అన్యాయంపై హుస్సేన్ నాయక్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ తండాల గ్రామపంచాయతీలలో దాదాపుగా 100 శాతం ఎస్ టి లంబాడి ప్రజలు ఓట్లను కలిగి ఉండి కేవలం ఒకటి రెండు ఓట్లు ఇతర కులాలకు సంబంధించిన ఓట్లు ఉంటే ఎస్టీలకు కాకుండా ఇతర కులాలకు వారికి సర్పంచ్ గా రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. ఉదాహరణకు మహబూబాబాద్ మండల లక్ష్మీపురం తండా గ్రామపంచాయతీ అదేవిధంగా మరిపెడ మండలం లింగ్యా తండా గ్రామపంచాయతీలో రెండు ఓట్లు ఇతర కులాలకు చెందిన ఓట్లు ఉంటే వారికే రిజర్వేషన్ కేటాయించారు తండాల గ్రామపంచాయతీలలో ఎస్టీలకు అధికారం ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ గుంజుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా జడ్పిటిసి స్థానాలలో ఎస్టీలకు పూర్తిస్థాయి అన్యాయం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో చూస్తే గార్ల, బయ్యారం, పెద్ద గూడూరు, కొత్తగూడ, గంగారం వంటి ఏజెన్సీ మండలాలలో పెసా చట్టాలకు వ్యతిరేకంగా, ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ గిరిజనులకు తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నారు. అగ్రకులాలకు చెందినవారు ఎస్టీలు రాజకీయంగా ఎదగకుండా అడగదొక్కుతున్నారని అన్నారు. ఎస్టి స్థానాలలో ఇతర కులాలకు రిజర్వేషన్లను కేటాయిస్తున్నారని అన్నారు. మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా అయినా కూడా మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గా జనరల్ స్థానాన్ని కేటాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎస్టీలపై అగ్రకులాల ఆధిపత్యం ఏ విధంగా ఉందో ప్రజలు గమనించాలని కోరారు. ఈ రిజర్వేషన్లపై పునరాలోచన చేసే విధంగా స్థానిక సంస్థల్లో ఎస్టీలకు పూర్తిస్థాయి న్యాయం జరిగే విధంగా రిజర్వేషన్ స్థానాలు కేటాయించాలని వెంటనే రాష్ట్ర ఎన్నికల కమిషన్ మరియు చీఫ్ సెక్రటరీలకు అత్యవసర నోటీసులు జారీ చేయాలని కోరారు.

పత్తి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 04,మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం కపాస్ కిసాన్ యాప్ వినియోగంపై సమగ్ర శిక్షణా కార్యక్రమం సాఫ్ట్‌వేర్ టెక్నికల్ బృందం సహకారంతో నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమం పత్తి రైతులకు మరింత సులభతరమైన, పారదర్శకమైన మరియు డిజిటల్ విధానంలో కొనుగోలు సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో చేపట్టబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ప్రాంతీయ మార్కెటింగ్ ఉప సంచాలకురాలు వి. పద్మావతి, సిపిఓ సంజీవరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ మరియు వ్యవసాయ అధికారి బాబురావు తో కలిసి పాల్గొన్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ, కపాస్ కిసాన్ యాప్ రైతులకు ఒక సమగ్ర సమాచార వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ పత్తి అమ్మకాల వివరాలు, రోజువారీ మార్కెట్ ధరలు, పంట తూకం వివరాలు మరియు చెల్లింపు సమాచారాన్ని సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. యాప్ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పెరిగి, రైతులకు సమయానికి న్యాయమైన ధర అందేలా చర్యలు చేపట్టినట్లు ఆమె వివరించారు.

జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ, డిజిటల్ టెక్నాలజీ వినియోగం ద్వారా రైతులు మధ్యవర్తుల దుర్వినియోగం నుండి రక్షించబడతారని, మార్కెట్ లావాదేవీలపై స్పష్టమైన సమాచారం అందుకోవచ్చని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ రైతుల చేతుల్లో సమాచార శక్తిని అందిస్తున్నదని, దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ మాట్లాడుతూ, ఈ యాప్ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాల పనితీరులో సమయపాలన మరియు సామర్థ్యం పెరుగుతుందని, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా డిజిటల్ పద్ధతిలో జరగడం వలన నమ్మకం పెరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులు యాప్ వినియోగంపై ప్రాక్టికల్ ప్రదర్శన ఇచ్చి, ఏ ఈ ఓ ఎస్, ఎం ఏ ఓ ఎస్, , ఏ డి ఏ ఎస్,మరియు మార్కెటింగ్ సిబ్బందికి దశలవారీగా యాప్ ఉపయోగించే విధానం వివరించారు.

జిల్లాలోని అన్ని వ్యవసాయ విస్తరణాధికారులు (ఏ ఈ ఓ ఎస్) మండల వ్యవసాయాధికారులు (ఎం ఏ ఓ ఎస్), అసిస్టెంట్ డైరెక్టర్లు (ఏ డి ఏ ఎస్) మరియు మార్కెటింగ్ శాఖ సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొని యాప్ యొక్క సాంకేతిక అంశాలను ప్రత్యక్షంగా నేర్చుకున్నారు. పాల్గొన్న అధికారులు యాప్ పై తమ సందేహాలను వ్యక్తపరచగా, టెక్నికల్ బృందం వాటికి సమాధానాలు ఇచ్చారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం...

- బలమైన అభ్యర్థులను ఎంపిక చేయండి.
- 5న ఖమ్మంలో జరిగే ఆహ్వానసంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 04,

కొత్తగూడెం : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని, గ్రామకమిటీలు, వార్డు కమిటీలను అప్రమత్తం చేసి పోటీ చేసిన ప్రతి స్థానంలో సిపిఐ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండలాల ముఖ్య నాయకుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు, జిల్లాలో సిపిఐని ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు, కార్మికుల పక్షాన సిపిఐ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న పోరాటాలే సిపిఐ అభ్యర్థుల గెలుపుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల సమన్వయంతో వచ్చే పార్టీలు, రాజకీయ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, నిత్యం ప్రజల్లో మమేకమయ్యే పార్టీ సిపిఐ ఒక్కటేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చట్టసభల్లో అన్నివర్గాల ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిస్కారంకోసం కూనంనేని చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సర్పంచి, ఎంపిటిసి, ఏడిపిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యత మండల, గ్రామకమిటీలదేనని, ఈ ఎంపికలో ఎలాంటి వత్తిళ్లకు తావివ్వొద్దని సూచించారు. బలమైన అభ్యర్థులను, ప్రజల్లో ఉండే వారిని ఎంపిక చేసి పోటీలో నిలబెట్టి గెలిపించుకోవడం ద్వారా ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని గుర్తించాలన్నారు. డిసెంబర్ నెల 26న ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభ, ఉత్సావాలు నిర్వహిస్తున్నామని, బహిరంగ సభ విజయవంతంకోసం ఆదివారం ఖమ్మంలో ఆహ్వానసంఘం సమావేశం నిర్వహిస్తున్నామన్నారు, ఈ సమావేశానికి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, ఆహ్వానసంఘం సమావేశాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలనీ సూచించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, భూక్య దస్రు, మండలాల కార్యదర్శులు ధీటి లక్ష్మీపతి, కోమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ధనలక్ష్మి, జక్కుల రాములు, రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొంమరు.

నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించేలా శిక్షణ కార్యక్రమాలు
- నామినేషన్ల స్వీకరణకు మండలాల్లో పకడ్బందీ ఏర్పాట్లు
- స్థానిక సంస్థల ఎన్నికల కోసం నామినేషన్ స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాల పై మండల అధికారులతో వీసీ ద్వారా సమీక్షించిన అదనపు కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి శనివారం సాయంత్రం స్థానిక సంస్థల ఎన్నికల కోసం నామినేషన్ స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్, టీమ్ ల ఏర్పాటు, తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ స్వీకరణకు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్ లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎంపీడీఓలకు అందించాలని, ప్రతి మండలంలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు నియామకం పూర్తి చేయాలని అన్నారు.ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా పటిష్ట శిక్షణ అందించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై పూర్తి శిక్షణ అందించాలని అన్నారు.పోలింగ్ అధికారులకు శిక్షణ అందించాల్సి ఉంటుందని, మండలాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 6 న మొదటి దశ ర్యాండమైజేషన్ తర్వాత డ్యూటి అలాట్ చేయనున్నట్లు అన్నారు.ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వీస్ ఓటర్లకు, పీడి యాక్ట్ క్రింద అరెస్టైన వారికి, ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని, ఓటర్ జాబితా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాల్సిన వారి పేర్లు రౌండప్ చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ, ప్రచారాలు అనుమతి లేవని, అభ్యర్థితో పాటు ముగ్గురికి మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు, ర్యాలీలో నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు.ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, అదనపు డిఆర్డిఓ జయశ్రీ, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అండతో పూర్తయిన జి ప్లస్ త్రీ నిర్మాణం

- నోటీసులు ఇచ్చాం అంటూ అండగా నిలిచిన అధికారులు
- అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచిన అధికారుల పై చర్యలు తీసుకునేది ఎవరు ?
- కొన్ని సంవత్సరాలుగా ఓకే మండలంలో ఎంపీ ఓ
- రిపోర్టర్లు పలుమార్లు ఫోన్ చేసిన స్పందించని ఎంపిఓ
- గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ జి ప్లస్ త్రీ నిర్మాణాలకు సహకరిస్తున్న ఎంపీ ఓ సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలి

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవి పల్లి ప్రతినిధి, అక్టోబర్ 04,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం లో గిరిజన చట్టాలను1/70 యాక్టును తుంగలో తొక్కుతూ జి ప్లస్ త్రీ నిర్మాణాలు అధికారుల అండతో పూర్తయినాయి. ఇక ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న జి ప్లస్ త్రీ నిర్మాణాలు. పట్టించుకునే వారే లేకపోవడంతో జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలు జోరుగా మండలంలో కొనసాగుతున్నాయి. పంచాయతీ సెక్రటరీలు నోటీసులు ఇచ్చాం అంటూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప వారూ చేసేదేమీ లేదు.. గత కొన్ని సంవత్సరాలుగా ఎంపీఓగా ఓకే మండలంలో ఉండడంతో ఆయన ఆడిందే ఆటగా పాడిందే పాటగా అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతూ అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న వారికి అండగా నిలుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పంచాయతీ సెక్రెటరీ ఎంపీఓలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు. ఐదు సంవత్సరాలు ఒకే మండలంలో పోస్టింగ్ ఉండడంతో అతను ఏదంటే అదే జరుగుతుంది. రెండు మూడు సంవత్సరాలకే బదిలీపై వెళ్లాల్సిన అధికారులు ఐదు సంవత్సరాలు అయినా ఒకే మండలంలో తిష్ట వేసుకొని ఉండడం వెనుక ఆంతర్యమేంటో అర్థం కాని పరిస్థితి లక్ష్మీదేవి పల్లి మండలంలో కొనసాగుతుంది. ఎంతగా అవినీతి జరుగుతుందో జి ప్లస్ త్రీ నిర్మాణాలు ఏ విధంగా రూపుదిద్దుకుంటున్నాయో ఎవరిని అడిగిన చెప్తారు. జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచేది మండల పంచాయతీ అధికారూ లే అనడంలో ఎటువంటి సందేహం లేదు. గత కొన్ని నెలలుగా పలు పత్రికలలో జి ప్లస్ త్రీ నిర్మాణాలపై ప్రచురించినప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న దాఖలాలు లేకపోయింది. నోటీసులు ఇచ్చాము చర్యలు తీసుకుంటాము అంటూనే నిర్మాణాలు పూర్తయి వారి గృహప్రవేశాలు దగ్గరుండి పూర్తి చేస్తున్నారా అనడంలో ఎటువంటి సందేహమే లేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అధికారుల అండతో నిర్మిస్తున్న ఈ అక్రమ కట్టడాలను కూల్చివేయాలని కోరుతున్న ప్రజలు. ఈ జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న సెక్రటరీ ఎంపీఓలపై కఠిన చర్యలు తీసుకొని ఇటువంటి మరల పునరావృత్తం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరుతున్న ప్రజలు.

జాతీయ స్థాయిలో సత్తా చాటిన పల్లవి

ప్రత్యేకంగా అభినందించిన ఉప ముఖ్యమంత్రి

సికె న్యూస్ ప్రతినిధి :

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లో సత్తా చాటిన ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన తాల్లూరి పల్లవిని చూసి ఖమ్మం జిల్లా మొత్తం గర్విస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. జిల్లాకు చెందిన బిడ్డ జాతీయ స్థాయిలో సత్తా చాటడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రొగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో జాతీయ స్థాయిలో టాపర్ గా నిలవడం మనందరికీ గర్వకారణం అని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పల్లవి శనివారం జాతీయ అవార్డును స్వీకరించడం సంతోకరమని అన్నారు. తాల్లూరి పల్లవిని ఆదర్శంగా చేసుకుని యువత ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, శాస్త్రసాంకేతిక రంగాల్లో తమ ప్రతిభను చాటాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తాల్లూరి పల్లవి తల్లిదండ్రులు తల్లూరి రవి, అజితలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు.

రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి..

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- పత్తి కొనుగోలు సంబంధిత సేవలకు రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, వాట్సాప్ సేవలకు 8897281111 నందు సంప్రదించాలి
- వానాకాలం ధాన్యం కొనుగోలు, కపాస్ కిసాన్ యాప్ పై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :పత్తి, ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై, కపాస్ కిసాన్ యాప్ పై శనివారం సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో జిల్లాకు సంబంధించి 2 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మొత్తం 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ఉందని అన్నారు. సన్న ధాన్యం కొనుగోలుతో పాటు 3 నుంచి 4 నెలల లోపు మిల్లింగ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తూర్పారా పట్టిన తర్వాత నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన యంత్రాలను అందుబాటులో పెట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలని అన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఏ.ఈ.ఓ. సర్టిఫై చేయాలని అన్నారు. ధాన్యం కోతలు క్రమ పద్ధతిలో జరిగేలా చూడాలని, హార్వెస్టర్ల పనితీరు సరిగా ఉండేలా ఏ.ఈ.ఓ. లు పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో అవసరమైన గన్ని బ్యాగులు వారికి కేటాయించిన మిల్లుల నుంచి తెచ్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. రైతులకు గన్ని బ్యాగులను ముందే ఇచ్చే పద్ధతి మారాలని అన్నారు. జిల్లాలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు అందుబాటులో పెట్టాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మిల్లర్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పత్తి కొనుగోలు సులభతరం చేసే కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా మార్కెటింగ్ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి మాట్లాడుతూ బహిరంగ మార్కెట్ లో పత్తి ధర పడిపోతున్న నేపథ్యంలో కనీస మద్దతు ధర చెల్లించి సిసిఐ ద్వారా కొనుగోలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. నాణ్యమైన పత్తి పంట (8 శాతం తేమ) క్వింటాల్ 8110 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని అన్నారు. తేమ శాతం తగ్గుతూ ఉంటే మద్దతు ధర తగ్గుతుందని దీనిపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. పత్తి రైతులు మార్కెట్ కు వచ్చి ఇబ్బందులు పడకుండా ఇంటి వద్ద నుంచి స్లాట్ బుక్ చేసుకునే విధంగా కపాస్ కిసాన్ యాప్ లో సౌకర్యం కల్పించామని అన్నారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలకు రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, వాట్సాప్ సేవలకు 8897281111 నందు సంప్రదించాలని తెలిపారు.

అనంతరం మండలాల వారీగా కొనుగోలు కేంద్రాలలో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని వాటి పరిష్కారానికి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పత్తి కొనుగోలు, కపాస్ కిసాన్ యాప్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం. శ్రీలత, సంబంధిత అధికారులు, ఏడిఏలు, ఏఓలు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో మాదిగలు పోటీ చేయాలి

- జనరల్ స్థానాల్లో కూడా పోటీకు సిద్ధంగా ఉండాలి
- నామినేషన్ డిపాజిట్ ఫీజును మాదిగల ఐక్యవేదిక చెల్లించ టం జరుగుతుంది

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలంలో అంబేద్కర్ నాగరాజ్ అధ్యక్షతన మాదిగల ఐక్యవేదిక నిర్వహించడం జరిగింది...

ఈ ఐక్యవేదిక ముఖ్య ఉద్దేశం.... చింతకాని మండలంలోఎస్సీ రిజర్వేషన్ ఉన్నచోట ఎంపిటిసిగా సర్పంచిగా మాదిగలో పోటీ చేయాలని మరియు జనరల్ ఉన్నచోట కూడా పోటీలో నిలబడాలని కోరారు కనీసం ఉప సర్పంచ్ వచ్చేటట్లుగా చూసుకోవాలి గ్రామ స్థాయిలో మండల స్థాయిలో ప్రతి పార్టీలోనూ మాదిగలకు అధ్యక్షతమండల స్థాయి.... పదవులు ఇవ్వాలనిఇప్పుడు ఎక్కడైతేఎస్సీ మాదిగలపోటీ చేస్తున్నారో వారికి నామినేషన్ డిపాజిట్ ఫీజుమాదిగల ఐక్యవేదిక నుంచే కట్టడం జరుగుతుంది.. మండల వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు..ఈ కార్యక్రమం అనంతరం చింతకాని ఎస్ఐ నూతనంగా బాధ్యతలుస్వీకరించిన వీరేంద్ర ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ...ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామంనుంచి వివిధ పార్టీవారుపాల్గొనడం జరిగింది.....

మత్తులో ఊగుతున్న యువత

- విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు
- జల్సాల కోసం పెడదారిని పడుతున్న యువత
- వాయావర్సలు లేకుండా మర్డర్లు చేయటానికి కూడా వెనకాడటం లేదు

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.గంజాయి మత్తులో యువత
మత్తులో నేరాలకు పాల్పడుతున్న యువత 18 నుంచి 25 వయసుగల పిల్లలు మత్తుకు బానిసై పెడదారిని పట్టి అనేకమైన నేరాల్లో ఇరుక్కుని తమ జీవితాలను ఆగం చేసుకుంటున్నారు. తల్లితండ్రులారా తస్మాత్ జాగ్రత్త? మన పిల్లల్ని ఈ వయసులో ఒక కంట కనిపెట్టకపోతే వాళ్లు తగు నేరాలకు పాల్పడి వాళ్ళ జీవితాలను ఆగం చేసుకుంటున్నారు కావున తల్లితండ్రులు ప్రతి ఒక్క పిల్లవాడిని ఒక కంట కనిపెడుతూ తగు సూచనలు సలహాలు ఇవ్వవలసిందిగా అలాగే చట్టరీత్యా నేరాలపై అవగాహన కల్పించవలసిందిగా, ప్రభుత్వంపై మరియు పేరెంట్స్ పై ఎంతో ఉన్నదని చెప్పవచ్చు. ఈ గంజాయి ప్యాకెట్లు 50 రూపాయల నుంచి 100 రూపాయల వరకు మరియు సిగరెట్ల రూపంలో కూడా గంజాయి అమ్మటం వలన యువత బాగా చెడిపోతుంది. ఈ యువత రాష్ట్రంలో ఏదో ఒకచోట తగు నేరాలకు పాల్పడి కేసులు పాలై నిండు జీవితాన్ని ఆగం చేసుకుంటుంది. యువతలో విద్యార్థులే అధికంగా ఉండటం వలన గ్రామాలలో పట్టణాలలో నిర్మానుష ప్రదేశాలలో గంజాయి సేవించి మత్తులో తూలుతున్నారు. ఈ మత్తులో కుటుంబ సభ్యులతో గొడవలకు దిగి డబ్బు కావాలి అని బెదిరించి వెనకాడకుండా నేరాలకు పాల్పడుతున్నారులి. అదేవిధంగా ఈ డబ్బుకి అలవాటు పడి దొంగతనాలకు కూడా వెనకాడటం లేదులి యువత గంజాయిని వివిధ రూపాలలో సేవిస్తూ, బహిరంగ ప్రదేశాలలో సిగరెట్ల రూపంలో పేపర్ రోల్ లో చుట్టి విక్రయించటం వలన యువత చెడిపోవడానికి ఎక్కువగా ఆస్కారం ఉంటుంది. దీనిపై పోలీస్ వ్యవస్థ నిఘ ఎక్కువగా పెట్టి అలాగే స్వచ్ఛంద సంస్థల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు

దుర్గదేవి శోభాయాత్ర, చందాయి పేటలో

అక్టోబర్ 04 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల కేంద్రంలోనీ చందాయిపెట్ గ్రామం లో శివాజి యూత్, దుర్గ భవాని,ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహం నింపారు.డీజే చిన్నారులు భరతనాట్యం, అమ్మవారి వేషధారణల ప్రత్యేక బృందం సాంప్రదాయబద్ధంగా అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పూలతో, నిమ్మకాయ దండలతో అమ్మవారికి, మంగళహారతులు, చిన్నారుల భరతనాట్యం శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం గ్రామం లోని పెద్ద చెరువు లో అమ్మవారిని నిమజ్జనం చేశారు

స్థానిక సంస్థల ఎన్నికల పొత్తు విషయమై మల్లు భట్టి విక్రమార్కను కలిసిన సిపిఐ నాయకత్వం

- సానుకూలంగా స్పందించిన మల్లు బట్టి విక్రమార్క

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీలు గ్రామ పంచాయతీ ఎన్నికల విషయంలో సిపిఐ కాంగ్రెస్ పొత్తు విషయమై మధిర క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను సిపిఐ నాయకత్వం కలిసి తాము పోటీ చేయబోయే స్థానాల జాబితాను బట్టి విక్రమార్కకు అందించింది. జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి నాయకత్వంలో మధిర నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపీపీ, జడ్పిటిసి,ఎంపీటీసీ, సర్పంచుల స్థానాలలో పోటీ చేయదల్చామో బట్టికి వివరించి చెప్పారు ఈ సందర్భంగా జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తాము ఇచ్చిన జాబితా విషయమై బట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారని కాంగ్రెస్ సిపిఐ గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పని చేసినాము స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా కలిసి పని చేస్తామని బట్టి కి నాయకత్వానికి తెలిపినట్లు ఆయన వివరించారు ఈ విషయమై కాంగ్రెస్ శ్రేణులకు కూడా దిశా నిర్దేశం చేయనున్నట్లు ఆయన తెలిపారని జమ్ముల జితేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో .సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ఏపూరి రవీంద్రబాబు బెజవాడ రవిబాబు ఎంఏ రహీం పావులూరి మల్లికార్జున్ కూచిపూడి రవీంద్రబాబు, చింతకాని మండల కార్యదర్శి దూసరి గోపాలరావు బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యు తూము రోషన్ కుమార్ , రాసాల మోహన్ రావు తదితరులు ఉన్నారు.

భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షతన జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల సన్నాక సమావేశం

మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో గజరాజు కాశీనాథ్ మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది ఈ సమావేశంలో జెడ్పిటిసి ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని సూచన చేశారు ఎంపీటీసీ ఆత్మకూరు మండలంలోని అన్ని స్థానాలకు పోటీ చేయడానికి సిద్ధంగా ఉంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు బొట్టు అబ్బయ్య రాష్ట్ర నాయకులు బొట్టు కృష్ణ మండల ఎన్నికల ఇంచార్జ్ దయ్యాల కుమారస్వామి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ ఓబీసీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు సూదగాని శ్రీహరి గౌడ్ కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబోజు అంజయ్య మండల ప్రధాన కార్యదర్శి రాగడి మచ్చ గిరి మండల ఉపాధ్యక్షులు బండ సోమయ్య సాయి రెడ్డి చంద్రారెడ్డి భూత అధ్యక్షులు లోడ్ వెంకటయ్య బుడిది నరేందర్ పవన్ రెడ్డి లోడ్ బద్రి కోల రవి బి మచ్చ గిరి ఏ మహేష్ బబ్బురి వీరస్వామి రేగడి సురేష్ బిజెపి సీనియర్ నాయకులు ఎరుకల వాసుదేవ్ రాఘవరెడ్డి పరకాల రాంబాబు నరేష్ జగదీష్ ఎస్సీ మోర్చా మండల కార్యదర్శి గజ్జెల్లి మధు బీజేవైఎం నాయకులు బండారు సాయి తదితరులు పాల్గొన్నారు

చింతకాని మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల బాల బాలికలకు స్కూల్ గేమ్స్ నిర్వహించబడును ఎం ఈ ఓ చింతకాని అధికారి.

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా చింతకాని మండలంలో నీ అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల బాల బాలికలకు కబడ్డీ వాలీబాల్ %ఎత్తుశి ఎత్తుశి% మరియు అథ్లెటిక్స్ పోటీలు సెంట్ తెరిసా హై స్కూల్ రామకృష్ణాపురం నందు 9 /10/25 న అండర్ 14 మరియు అండర్ 17 బాలికలకు మరియు 10/10/25 న అండర్ 14 మరియు అండర్ 17బాలురకు నిర్వహించబడును సన్నాహక కార్యక్రమంలో మండలంలోని పాఠశాలల పీడీలు ప్రధానోపాధ్యాయులు ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దొంగలను పట్టుకుని దేహశుద్ధి చేసిన గ్రామస్తులు

అక్టోబర్ 04 (సీ కే న్యూస్)చేగుంట మండలం వడియారం గ్రామంలో బైకు దొంగతనం చేసినా దొంగలను పట్టుకొని దేహశుద్ధి చేసి,ఓ దొంగ చేతిలో ఉన్న పెట్రోల్ ను గుర్తించి, అదే పెట్రోల్ అతని పై చల్లి నిప్పు పెట్టారు, వివరాలకు వెళితే, చేగుంట మండలం వడియారం గ్రామంలో శనివారం నాడు, ఈ సంఘటన
చోటుచేసుకుంది. గ్రామంలో ఓ బైకును ఎత్తుకెళ్లడానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులు, బైకును తీసుకెళ్లడం చూసి గమనించిన స్థానికులు అడ్డుకున్నారు. వారు బైకు దొంగతనం చేసినట్లు గుర్తించిన గ్రామస్తులు ఆగ్రహం తో వారిని దేహశుద్ధి చేస్తుండగా, ఓ దొంగ చేతిలో లో పెట్రోల్ బాటిల్ ని గుర్తించారు. అదే పెట్రోల్ అతనిపై చల్లి నిప్పు పెట్టారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గాయాలైన దొంగను సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు.

అనంతరం తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టిన పోలీసులు, దొంగలు జంగరాయి గ్రామానికి చెందిన
యేవాన్, మహిపాల్ గా గుర్తించారు. యేవాన్ కు తీవ్ర గాయాలు కాగా అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మరో దొంగ మహిపాల్ పై చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ లో ఫోక్సో కేసు నమోదు అయినట్లు తెలిపారు
ఇద్దరు దొంగలపై జరిగిన దాడికి సంబంధించిన వివరాలను తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డిలు వడియారం గ్రామానికి వెళ్లి స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నట్లు డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం 1987. 88 పిఎస్ గార్డెన్ లో సమావేశం

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్
1987 . 88 పూర్వ విద్యార్థుల బ్యాచ్ సమ్మేళనం. ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 1987. 88 పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం నాడు పిఎస్ గార్డెన్ లో సమావేశం నిర్వహించారు అనంతరం చిన్నప్పటి జ్ఞాపకాలుగుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయతంగా పలకరించుకున్నారు ఈ కార్యక్రమంలో బొబ్బల ఇంద్రారెడ్డి ఏనుగు కరుణాకర్ రెడ్డి తుమ్మల సత్తిరెడ్డి నాగం సత్తిరెడ్డి బాలకృష్ణ తవుటి కుసున కుమారి విజయనిర్మల కొండల్ లావు చిన్నం స్వామి తదితరులు పాల్గొన్నారు

మంచికట్ల శ్రీనివాస్ నూతన గృహప్రవేశం, ముఖ్య అతిథి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

చేగుంట పట్టణ మాజీ సర్పంచ్

అక్టోబర్ 04 (సి కె న్యూస్) చేగుంట /
చేగుంట మండల్ మాజీ సర్పంచ్ మరియు మండల్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రారంభించారు, వారితోపాటు మరియు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి మోదం శ్రీనివాస్,రంగయ్య గారి రాజిరెడ్డి, మోదం శీను సుభాష్ రెడ్డి, డాక్టర్ రమేష్, జీవన్ రెడ్డి, డిష్ రాజు, ల్యాబ్ రవి, గుండ్ల సంపత్, అన్నం రవి, విశ్వేశ్వరరావు, సత్తిరెడ్డి, రణం శ్రీనివాస్, వివిధ గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నరు,

పౌల్ట్రీ ఫామ్ లో హత్య పై అనుమానాలు

అక్టోబర్ 04 (సీ కే న్యూస్) చేగుంట /
మెదక్ జిల్లా. చేగుంట మండలం. ఇబ్రహీంపూర్ గ్రామంలో పౌల్ట్రీ పామ్ లో హత్య అనుమానాలు వ్యక్తమౌతున్నయి.దినీపై స్పందిచిన ఎమ్మార్పిఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు. చేట్లపలి యాదగిరి మాదిగ. చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ.బక్క సాయిబాబా మాదిగ.జిల్లా అధ్యక్షులు చేట్లపలి యాదగిరి మట్లడుతు పౌల్ట్రీపమ్ లొ పని చేసుకొవాడనికి వచ్చిన బార్యబార్తలు బార్య ఉరివేసుకుంది బార్త హత్యా చేషడని ఇలాంటివి విన్న కుటుంబసభ్యులకు పౌల్ట్రీ పమ్ ఎజమన్యపైన అనుమానం ఎజమాని హత్యచేషడని కూటుంబసబ్యుల అరొపాన వ్యక్తం చేస్తున్నారు పౌల్ట్రీ ఎజమనీ హత్యచేసి తను తపీంచుకొవడనకి ఇనేరం బార్త చేసినటుగ చీత్రకరించి తప్పు తొవ్వపటిస్తున్నరు అని అనుమనలు వ్యక్తమౌతున్నయి పౌల్ట్రీ పమ్ ఎజమణిపై కేసుపైల్ చెసి చట్టపారంగ అరేస్ట్ చేసి దినీపై నిజనీజలు తెలుసుకొని అమ్మాయి కుటుంబ సబ్యులకు సరిఅయిన న్యాయం చేయలని పోల్లిస్ వరిని ప్రాబుత్వని డీమండ్ చేస్తున్నారు వరికి న్యాయం జరిగే వరకు ఎమ్మర్పిఎస్ అండగ ఉంటది అని వారు తెలిపారు,

నేడు తెలంగాణ రెవెన్యూగృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధిర నియోజకవర్గంలో పర్యటన వివరాలు

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.
ఆదివారం తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉదయం 10 గంటలకు కూసుమంచి మండల రాజుపేట గ్రామం చేరుకుంటారు
11:45 కు ఖమ్మం గుర్రం జగన్మోహన్ రావు ఫంక్షన్ హాల్
11 గంటలకు ఖమ్మం ఎస్ఆర్ కన్వెన్షన్
12 గంటలకు మధిర నియోజకవర్గంలో ఆత్మకూర్రు గ్రామాన్ని చేరుకుంటారు..
12 30 మధిర –ఇల్లూరు
మధ్యాహ్న01.00 మధిర –మర్లపాడు
2.15. వేంసూరు –అడసర్ల పాడు
3 :30 వేం సూర్కుంచ పర్తి
సాయంత్రం 4.00 వేంసూరు –శంభుని గూడెం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిత్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

కరూర్ తొక్కిసలాట... విజయ్ పార్టీపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు! అవును... కరూర్ లో టీ

గత వారం కరూర్ లో జరిగిన తొక్కిసలాట తమిళనాడు రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 41 మంది మృతి చెందగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ సమయంలో సినీ నటుడు విజయ్, తమిళగ వెట్రీ కజగం (టీవీకే) పార్టీపై మద్రాస్ హైకోర్టు తీవ్రంగా మండిపడింది. ఈ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు చేసింది.

అవును... కరూర్ లో టీవీకే పార్టీ అధినేత విజయ్ జరిపిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మద్రాస్ హైకోర్టు తీవ్రంగా మండిపడింది. ఇందులో భాగంగా.. 41 మంది ప్రాణాలను బలిగొన్న విషాదం తర్వాత ఎటువంటి పశ్చాత్తాపం చూపకుండా అక్కడి నుండి పారిపోయారని జస్టిస్ సెంథిల్ కుమార్ అన్నారు!ఇదే సమయంలో హిట్ అండ్ రన్ కేసులో టీవీకే ప్రచార బస్సును సీజ్ చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. అదేవిధంగా... ర్యాలీలోని అన్ని సీసీటీవీ కెమెరాలను, ముఖ్యంగా విజయ్ బస్సు లోపల, వెలుపల ఉన్న వాటిని సీజ్ చేయాలని కూడా ఆయన పోలీసులను కోరారు. ఐజీపీ అస్రా గార్గ్ నేతృత్వంలో సిట్ ను ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించింది.ఈ సందర్భంగా నటుడిని చూడటానికి వచ్చిన వారిని ర్యాలీ నిర్వాహకులు వదిలేశారని.. చివరికి వారు ప్రాణాలు కోల్పోయారని.. పార్టీ వారిని రక్షించాల్సిందని న్యాయస్థనం పేర్కొంది. ఇదే సమయంలో ఈ ఘోర సంఘటన తర్వాత వారు ఎటువంటి పశ్చాత్తాపం, బాధ్యత లేదా విచారం వ్యక్తం చేయలేదని కోర్టు వ్యాఖ్యానించింది.ఇదే సమయంలో... స్థానిక పోలీసుల దర్యాప్తుపై అసంతృప్తి వ్యక్తం చేసిన కోర్టు.. టీవీకే నాయకుల పట్ల రాష్ట్రం దయ చూపుతున్నట్లు కనిపిస్తోందని చెబుతూ.. విజయ్ పై ఎందుకు కేసు నమోదు చేయలేదని కూడా ప్రశ్నించింది! అదేవిధంగా... సెప్టెంబర్ 27న జరిగిన ఈ దుర్ఘటనపై సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన రెండు పిటిషన్లను ధర్మాసనం కొట్టివేసింది.

ఆదవ్ అర్జునపై చర్యలు చేపట్టాలి!:

మరోవైపు.. టీవీకే నిర్వాహకుడు ఆదవ్ అర్జున తన 'ఎక్స్' ఖాతాలో.. విప్లవం సృష్టించాలని పోస్టు చేసిన వ్యవహారంపై చర్యలు చేపట్టాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా... బాధ్యతారహిత పోస్టులపై పోలీసులు జాగ్రత్తగా దర్యాప్తు చేసి కేసు నమోదు చేయాలని పేర్కొంది.

ముందస్తు బెయిల్ నిరాకరణ!:

కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి పోలీసులు టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, ఉప కార్యదర్శి నిర్మల్ కుమార్, కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మదియళగన్ తదితరులపై 5 సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే మదియళగన్ ను అరెస్ట్ చేసి తిరుచ్చి సెంట్రల్ జైలుకి తరలించారు.ఈ నేపథ్యంలో... బుస్సీ ఆనంద్, నిర్మల్ కుమార్ ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. అయితే ప్రత్యేక విచారణలో మధురై బెంచ్ వారి ఇద్దరి ముందస్తు బెయిల్ పిటిషన్లను తోసిపుచ్చింది. కేసు దర్యాప్తు ప్రాథమిక దశలో ఉన్నందున బెయిల్ మంజూరు చేయలేమని పేర్కొంది. వారిద్దరి కోసం పోలీసులు గాలిస్తున్నారని తెలుస్తోంది.

ఎమ్మెల్యేల ఎఫెక్ట్: 'అసలు' సమస్యకు మందేది బాబూ!

క్షేత్రస్థాయిలో టీడీపీ ఎమ్మెల్యేల దూకుడు పెరుగుతోంది. వాస్తవానికి గత ఏడాది అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కూడా ఎమ్మెల్యేలపై అనేక విమర్శలు, వివాదాలు తెరమీదికి వచ్చాయి. అప్పట్లో నేరుగా చంద్రబాబు స్పందించారు. అనేక మందికి క్లాసిచ్చారు. అయినా.. అప్పటికి సరే అంటూ.. తలలూపిన నాయకులు తర్వాత మళ్లీ తమ బుద్ధిని ప్రదర్శిస్తూనే ఉన్నారు. తాజాగా అసెంబ్లీలో నలుగురు ఎమ్మెల్యే లు రెచ్చిపోయారు. ఫలితంగా కూటమిపైనే ప్రభావం పడింది.ఎవరు అవునన్నా.. కాదన్నా.. ఇది నిజం. అందుకే.. చంద్రబాబు స్వయంగా ఇప్పుడు మరోసారి కేబినెట్ భేటీ అనంతరం.. మంత్రులతో విడివిడిగా-కలివిడిగా చర్చించారు. మంత్రులకు ఎమ్మెల్యేల బాధ్యతలు అప్పగించారు. అయితే.. ఇది తాంబూలాలిచ్చేశాం.. అన్నట్టుగానే ఉంది తప్ప.. అసలు సమస్యకు ఎక్కడా మందు కనుగొన్న పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు పరిశీలకులు. ఎందుకంటే.. అసలు ఎమ్మెల్యేలకు.. క్షేత్రస్థాయిలో మంత్రులకే పడడం లేదు. ఇది నిష్మర సత్యం.ఈ విషయం చంద్రబాబుకు కూడా తెలుసు. జిల్లాలకు ఇంచార్జ్ మంత్రులుగా ఉన్న వారిని ఎమ్మెల్యేలు లెక్క చేయడం లేదు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. సదరు మంత్రులు ఆధిపత్య ధోరణిని ప్రదర్శి స్తున్నారని చెబుతున్న ఎమ్మెల్యేలు ఉన్నారు. మరికొందరు.. తమకు కూడా %-%వాటాలు%-% కావాలని పట్టుబ డుతున్నవారు ఉన్నారని అనే వారు కనిపిస్తున్నారు. ఇది.. మంత్రులకు-ఎమ్మెల్యేలకు మధ్య గ్యాప్ పెంచేసింది. ఫలితంగా ఇంచార్జ్ మంత్రులు జిల్లాల్లో సమన్వయ సమావేశాలు నిర్వహించడం కూడా మానేశారు.ఒకరిద్దరు బీసీ జనార్దన్‌రెడ్డి, వంగలపూడి అనిత, టీజీ భరత్ వంటివారు జిల్లాలకు వెళ్లినా.. వారిని సొంత పార్టీ ఎమ్మెల్యేలే పట్టించుకోవడం మానేశారు. దీంతో మంత్రులకు ఎమ్మెల్యేలకు దూరం పెరిగింది. మరి ఈ విషయం చంద్రబాబుకు తెలియదని అనుకోవాలా? అనేది ప్రశ్న. ఎందుకంటే.. ఇప్పుడు అదే ఎమ్మెల్యేలను దారిలో పెట్టాలంటూ.. చంద్రబాబు మంత్రులకు సూచించారు. కానీ, క్షేత్రస్థాయిలో బలమైన ఎమ్మెల్యేల ధాటికి మంత్రులే.. మౌనంగా ఉన్నారన్నది బహిరంగ రహస్యం. ఇక్కడ మంత్రుల తప్పు కూడా ఉంది. ఎమ్మెల్యేలు చెప్పిన పనులను వారు చేయడం మానేసి.. వారికి నచ్చిన అజెండాను అమలు చేస్తున్నారన్న విమర్శ కూడా ఉంది.

మళ్లీ.. మళ్లీ ఏంటీ మాటలు.. బాబుపై రగిలిపోతున్న ఎమ్మెల్యేలు

ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపట్ల కూటమి ఎమ్మెల్యేలు.. ముఖ్యంగా టీడీపీ ఎమ్మెల్యేలు నొచ్చుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీపై భయంతో ఎవరూ ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడకపోయినా, తమ అంతర్గత సంభాషణల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పదే పదే అంటున్న మాటలతో తీవ్రంగా బాధపడుతున్నట్లు చెబుతున్నారు. తమ తప్పులు ఉంటే పిలిచి చెప్పాల్సిందిపోయి, తామేదో నేరం, ఘోరం చేసినట్లు పత్రికలకు లీక్ లిస్తూ అవమానిస్తున్నారని ఎమ్మెల్యేలు జీర్ణించుకోలేకపోతున్నట్లు చెబుతున్నారు.కేబినెట్ సమావేశం సందర్భంగా శుక్రవారం మరోసారి కూటమిలో కొందరు ఎమ్మెల్యే పనితీరుపై ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. ఎమ్మెల్యేలు కట్టుతప్పుతు న్నారని జిల్లా ఇన్చార్జి మంత్రులు బాధ్యత తీసుకుని తమ పరిధిలో ఉన్న శాసనసభ్యులు సరిగా నడుచుకునేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కొందరు ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలపై చంద్రబాబు అసహనం వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యేల ప్రవర్తన వల్ల కూటమికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల ఎమ్మెల్యేలు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలా చెప్పడంలో ఎవరికీ అభ్యంతరం లేకపోయినా, ఒకరిద్దరు చేసిన పనికి అందరినీ నిందించడం కరెక్టు కాదన్న అభిప్రాయమే వ్యక్తమవుతోంది. ప్రస్తుతం కూటమి తరఫున 164 మంది ఎమ్మెల్యేలు ఉండగా, అందరికీ మందలించే అధికారం చంద్రబాబుకు ఉందని అంటున్నారు. ఆయన పిలిచి మాట్లాడితే ఏ ఒక్కరు ఎదరు మాట్లాడే అవకాశమే లేదు. పైగా తమ విషయం ముఖ్యమంత్రి ద్రుష్టిలో ఉందని జాగ్రత్తగా నడుచుకునే అవకాశం కూడా ఉంది. కానీ, చంద్రబాబు ఈ అవకాశాన్ని వినియోగించుకోకుండా మంత్రులపై భారం వేసి వదిలేస్తున్నారు. ఇదే సమయంలో చంద్రబాబు వ్యాఖ్యలు పత్రికలలో పతాక శీర్షికల్లో వస్తుండటం వల్ల కూటమి ఎమ్మెల్యేలు అంతా ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు.

నిజానికి కూటమిలో ప్రస్తుతం మంత్రులుగా ఉన్నవారికంటే కొందరు ఎమ్మెల్యేలు చాలా సీనియర్లు. వారిని కంట్రోల్ లో పెట్టడం ఇన్చార్జి మంత్రుల తరం కాదని పార్టీలో అభిప్రాయం వ్యక్తమవుతోంది. పైగా ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాలకు సుప్రీంగా వ్యవహరిస్తున్నారు. గత ఎన్నికల్లో ఎంతో కష్టపడి పనిచేసిన తాము గెలిచిన తర్వాత స్వతంత్రంగా వ్యవహరించకుండా కట్టడి చేయడం ఎంతవరకు కరెక్టు అన్న అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. తాము ఎవరినైనా ఇబ్బంది పెడితే ముఖ్యమంత్రికి ఫిర్యాదులు వెళతాయి కదా? అలాంటి ఫిర్యాదులు వస్తే పిలిచి నిలదీసే అవకాశం ఉండగా, ప్రతి పది హేను రోజులకు ఒకసారి జరిగే కేబినెట్ భేటీల్లోనూ, అసెంబ్లీ సమావేశాల ముందు, తర్వాత పరోక్షంగా క్లాసులు పీకడమేంటని ఆవేదన చెందుతున్నారని అంటున్నారు.

తండ్రి లాంటి ముఖ్యమంత్రి చంద్రబాబు తమను పిలిచి తిట్టినా తాము ఎవరమూ బాధపడమని కానీ, తామేదో క్షమించరాని నేరం చేసినట్లు పదేపదే పత్రికలకు ప్రధాన శీర్షిక వార్తలుగా మారడమే ఆవేదనకు గురిచేస్తోందని అంటున్నారు. అదే సమయంలో ప్రతిపక్షం కూడా ముఖ్యమంత్రి మాటలను చిలవలు పలవులు చేస్తూ రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాము అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నట్లు పరోక్షంగా ముఖ్యమంత్రి చెబుతున్నట్లు అవుతోందని, దీనివల్ల విపక్షానికి స్వయంగా అస్త్రాలిచ్చిన వారం అవుతున్నామని ఎమ్మెల్యేలు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీరు మార్చుకోవాల్సివుందని పార్టీ పెద్దలతో మొరపెట్టుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే పార్టీలో సుప్రీం కమాండర్ అయిన చంద్రబాబుతో చర్చించేందుకు ఎవరూ సాహసించకపోవడం వల్ల ఎమ్మెల్యేలు తరచూ మాటలు కాయాల్సివస్తోందని అంటున్నారు.

మరో దేశానికి మహిళా ప్రధాని.. చరిత్రలో తొలిసారిగా ఎన్నిక

ప్రపంచంలో అణుబాంబు దాడికి గురైన ఏకైక, చిట్టచివరి దేశం జపాన్. సరిగ్గా 80 ఏళ్ల కిందట జరిగిందీ దాడి. ఆ దెబ్బ నుంచి మిగతా దేశాలు ఇప్పటికీ కోలుకోలేకపోయేవి.. కానీ, ఎవరూ ఊహించని విధంగా జపాన్ ఆర్థికంగా అంతర్జాతీయ శక్తిగా ఎదిగింది. ఇటీవల మన పొరుగుదేశం నేపాల్ లో హింస చెలరేగి.. ప్రధానమంత్రి ఓలీ రాజీనామా చేయాల్సి వచ్చిన సంగతి తెలిసిందే. ఆయన పదవి దిగిపోయిన తర్వాత మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కిని ప్రధానిగా తాత్కాలికంగా ఎన్నుకున్నారు. దీంతో భారత ఉపఖండంలో నేపాల్ కు కూడా ఒక మహిళ ప్రధాని అయిన రికార్డు దక్కింది. ఇప్పుడు మరో దేశానికి కూడా మహిళా ప్రధాన మంత్రి వచ్చారు. అయితే, ఇది కూడా ఆ దేశ చరిత్రలో తొలిసారి కావడం విశేషం.

డెవలప్ సరే.. జెండర్ ఈక్వాలిటీ ఏది...?

ఎక్కడో అన్ డెవలప్డ్ కంట్రీస్ లో కూడా మహిళలు ప్రధానమంత్రులు అవుతున్నారు. బంగ్లాదేశ్ వంటి చిన్న దేశాలకూ మహిళలు దశాబ్దాల కిందటే ప్రధానులు అయ్యారు. కానీ, రెండో ప్రపంచ యుద్ధంలో అణుబాంబు దాడి తర్వాత కొన్నేళ్లలోనే శాంతి కాముక దేశంగా మారి.. పని మాత్రమే ధ్యేయంగా పెట్టుకుని డెవలప్ అయిన దేశం జపాన్. కానీ, అక్కడ ఇంతవరకు మహిళ ప్రధాని కాలేకపోయారు. తొలిసారిగా సనై తకైచి ఈ పదవిని చేపట్టనున్నారు.

ఈ శనివారం...

సరిగ్గా నేపాల్ సంక్షోభం జరిగిన సెప్టెంబరు మొదటి వారంలోనే జపాన్ ప్రధాని పదవికి రాజీనామా చేశారు షిగెరు ఇషిబా. జపాన్ లో ప్రస్తుతం లిబరల్ డెమోక్రాటిక్ పార్టీ (ఎల్డీపీ) అధికారంలో ఉంది. ఈ పార్టీకి అధ్యక్షులుగా ఉన్నవారే ప్రధాని అవుతారు. తకైచి ఎల్డీపీ చీఫ్ గా ఎన్నికవడంతో ప్రధాని పదవిలో కూడా కూర్చోనున్నారు.జపాన్ లో పార్లమెంటు ఎగువ సభ ఎన్నికల్లో ఎల్డీపీ మెజారిటీ సాధించలేకపోయింది. దిగువ సభలో అంతకుముందే మెజారిటీ కోల్పోయింది. ఇషిబా రాజీనామా చేయాల్సి వచ్చింది. శనివారం పార్టీ అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. షింజిరో కోయిజిమితో ప్రధానంగా తలపడిన తకైచి విజయం సాధించారు.44 ఏళ్ల కోయిజుమి మాజీ ప్రధాని కుమారుడు. ఇక 64 ఏళ్ల తకైచి... 1993లో నారా నుంచి ఎంపీగా గెలిచారు. ఎల్డీపీ ప్రభుత్వంలో కీలక మంత్రి పదవులు చేపట్టారు. వీటిలో లింగ సమానత్వ శాఖ మంత్రిత్వ బాధ్యతలూ ఉండడం గమనార్హం.

ట్రంప్ ఇక అస్సలు ఆగడు అంతే.. ట్రోల్స్ ట్రోల్స్ పో

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల గాజా శాంతి ప్రణాళిక చుట్టూ ప్రపంచ రాజకీయాల్లో ముఖ్యమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ట్రంప్ తన చొరవను నోబెల్ శాంతి బహుమతికి అర్హతగా ప్రకటించుకుంటున్నారు.

హమాస్ పాక్షిక అంగీకారం

ట్రంప్ ఇచ్చిన గడువుకు స్పందిస్తూ, పాలస్తీనా తీవ్రవాద సంస్థ హమాస్ ట్రంప్ ప్రణాళికలోని కొన్ని ముఖ్య అంశాలకు అంగీకారం తెలిపింది. ముఖ్యంగా, ఇజ్రాయెల్ బందీలందరినీ విడుదల చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. అయితే, ప్రణాళికలోని కొన్ని అంశాలపై మరింత చర్చ అవసరమని పేర్కొంది.

ట్రంప్ స్పందన.. ఇజ్రాయెల్‌కు ఆదేశం

హమాస్ ప్రకటన తర్వాత ట్రంప్ వెంటనే ఇజ్రాయెల్‌ను గాజాపై బాంబు దాడులు తక్షణమే ఆపాలని ఆదేశించారు. శాశ్వత శాంతికి హమాస్ సిద్ధంగా ఉందని తాను నమ్ముతున్నట్లు పేర్కొన్నారు.

ఇజ్రాయెల్ అంగీకారం

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం, ట్రంప్ ప్రణాళికలోని మొదటి దశను అమలు చేయడానికి తాము సిద్ధమవుతున్నట్లు తెలిపింది. ఇది బందీల విడుదలకు సంబంధించిన అంశాలను కలిగి ఉంది. ట్రంప్ దృష్టికి అనుగుణంగా యుద్ధాన్ని ముగించడానికి సహకరిస్తామని నెతన్యాహు కార్యాలయం పేర్కొంది.

నోబెల్ లాబీయింగ్

ట్రంప్ ఈ శాంతి ప్రణాళికను తన ఎనిమిదో ప్రపంచ సంఘర్షణ పరిష్కారంగా పేర్కొన్నారు. గతంలో భారత్-పాకిస్తాన్ సహా ఏడు యుద్ధాలను ఆపినట్లు ఆయన ప్రకటించుకున్నారు. ఈ ప్రకటనలను భారత్ తోసిపుచ్చింది. ఇజ్రాయెల్, పాకిస్థాన్‌తో సహా పలు దేశాల నాయకులు ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసిన నేపథ్యంలో ఈ గాజా ప్రణాళిక ఆయనకు ఆ బహుమతి దక్కడానికి 'కొత్త ఆయుధం'గా మారింది.

ప్రణాళికలోని ముఖ్య అంశాలు

ఈ 20 సూత్రాల ప్రణాళికలో తక్షణ కాల్పుల విరమణ, బందీలు-ఖైదీల మార్పిడి, గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాల క్రమబద్ధమైన ఉపసంహరణ, హమాస్ నిరాయుధీకరణ, అంతర్జాతీయ పర్యవేక్షణలో తాత్కాలిక పాలక సంస్థ ఏర్పాటు వంటి అంశాలు ఉన్నాయి.

ప్రపంచ నాయకుడి వ్యూహాలు, ముఖ్యంగా ట్రంప్ వంటి వ్యక్తి యొక్క వ్యూహాలు.. వాటిపై సోషల్ మీడియాలో మీమ్స్ జరుగుతున్న నేపథ్యంలో, ఇజ్రాయెల్-హమాస్ వివాద పరిష్కారానికి ఆయన తీసుకున్న చొరవపై ప్రపంచం దృష్టి సారించింది.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

గుండెజబ్బులే పెద్ద భారం

గుండెజబ్బుల భారం రోజురోజుకీ గణనీయంగా పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి మూడు మరణాల్లో ఒకటి వీటితోనే సంభవిస్తోందని తాజా గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజెస్ (జీబీడీ) అధ్యయనం పేర్కొంటోంది. దీని వివరాల్లోకి వెళ్తే..

అన్ని ప్రాంతాల్లోనూ అన్నింటికన్నా ఎక్కువగా పక్షవాతమే మరణాలకు, వైకల్యానికి కారణమవుతోంది.

ఆడవారి కన్నా మగవారిలో మరణాల శాతం ఎక్కువగా ఉంటోంది. 50 ఏళ్లు దాటాక దీని ముప్పు బాగా పెరుగుతోంది.

గుండె జబ్బులతో ముడిపడిన మరణాల సంఖ్య శరవేగంగా పెరుగుతోంది. వీటితో 1990లో 1.31 కోట్ల మరణాలు సంభవించగా 2023లో ఇది 1.92 కోట్లకు ఎగబాకింది.

జనాభా వృద్ధి, వయోభారం.. ఊబకాయం, మధుమేహం వంటి రకరకాల ముప్పు కారకాలు మరణాలు పెరగటానికి దోహదం చేస్తున్నాయి.

2023లో 24 కోట్ల మంది గుండె రక్తనాళాల పూడికలతో ప్రభావితమయ్యారని అంచనా. అదే కాలి రక్తనాళాల్లో పూడికలతో 12.2 కోట్ల మంది ఇబ్బంది పడ్డారు.

2018-2023 మధ్యకాలంలో శరీర ఎత్తు, బరువు నిష్పత్తి (బీఎంఐ), పరగడుపున రక్తంలో గ్లూకోజు మోతాదులు ఎక్కువగా ఉండటం చాలా వేగంగా పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఊబకాయం, మధుమేహం పెరుగుతున్న తీరుకు ఇది దర్పణం పడుతోంది.

వైకల్యం కారణంగా కోల్పోయిన జీవనకాలం (సంవత్సరాల్లో), మరణాల విషయంలోనూ గుండెజబ్బులే ముందు వరుసలో నిలుస్తున్నాయి.

ఆరోగ్యంగా జీవించాల్సిన సంవత్సరాలను కోల్పోవటానికి మార్చుకోదగిన ముప్పు కారకాలే ప్రధానంగా కారణం (79.6%) అవుతున్నాయి. ముఖ్యంగా అధిక బరువు, పరగడుపున గ్లూకోజు ఎక్కువగా ఉండటం, వాయు కాలుష్యం, సీసం ప్రభావం, అధిక ఉష్ణోగ్రతల వంటి ముప్పు కారకాలు బాగా ప్రభావం చూపుతున్నాయి.

పురుషుల్లో సంతాన భాగ్యానికి అవరోధాలు ఇవి..!

జీవనశైలి, ఆహార అలవాట్ల ప్రభావం కీలకం

రోజువారీ వ్యాయామం చేయడం వల్ల మంచి ఫలితం

ఒత్తిడి, అధిక, తక్కువ బరువు లేకుండా చూసుకోవాలి

కొత్తగా పెళ్లయిన వారు, పిల్లల కోసం ప్లాన్ చేసుకుంటున్న వారు తమ లైంగిక ఆరోగ్యం గురించి ముందుగా సమగ్రంగా తెలుసుకోవడం మంచిది. గతంతో పోలిస్తే సంతాన సాఫల్యత సామర్థ్యం గణనీయంగా తగ్గుతూ వస్తోంది. కొందరికి పెళ్లయిన వెంటనే సంతానం కలుగుతుంటే, కొందరు ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. దీనికి ఎన్నో కారణాలు ఉండి ఉండొచ్చు. ముఖ్యంగా నేటి జీవనశైలి, ఆహారం అలవాట్లు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. పురుషుల్లో సంతాన భాగ్యానికి అడ్డు పడుతున్న అంశాల గురించి ఇక్కడ చూద్దాం.

ఆరోగ్యకరమైన జీవనశైలి

పురుషుల్లో వీర్యకణాలు ఆరోగ్యంగా, చురుగ్గా ఉన్నప్పుడే సంతాన సాఫల్యత అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. వీర్యం నాణ్యతపై జీవనశైలి ప్రభావం ఉంటుంది. అందుకని పోషకాహారం, సమతులాహారం, తగినంత నీరు తీసుకోవాలి. మద్యపానం, పొగతాగడం, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.

ఒత్తిడి: తీవ్ర ఒత్తిడి కూడా సంతానానికి అడ్డుగోడగా వ్యవహరిస్తుంది. హార్మోన్ల ఉత్పత్తి, వీర్య ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వ్యాయామం, మెడిటేషన్, యోగా ద్వారా ఒత్తిడిని తొలగించుకోవచ్చు. మనసుకు ఉల్లాసాన్నిచ్చే వ్యాపకాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

బరువు

శరీర బరువు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అధిక బరువు, అదే సమయంలో తక్కువ బరువు ఉండకూడదు. ఈ విషయంలో న్యూట్రిషనిస్ట్ సలహా తీసుకోవడం మంచిది.

కాలుష్యం

పర్యావరణ కాలుష్య ప్రభావం కూడా సంతాన సాఫల్యతపై ఉంటుంది. అధిక వేడికి ఎక్కువ సమయం పాటు గురికాకుండా చూసుకోవాలి. పురుగు మందులు, మెటల్స్ ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి. గాలి కాలుష్యం ప్రభావం తగ్గించుకునేందుకు అధిక రక్షణనిచ్చే ఫేస్ మాస్క్ వాడాలి.

వ్యాయామాలు: క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడం వల్ల జీవక్రియలు మెరుగ్గా ఉంటాయి. లైంగిక సామర్థ్యం కూడా పెరుగుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోవడమే కాకుండా, వ్యాధి నిరోధక శక్తి బలపడుతుంది. ఇది కూడా సంతాన సాఫల్యతను మెరుగుపరుస్తుంది. దీనికితోడు వైద్యుల దగ్గరకు వెళ్లి ఏవైనా అవరోధాలు ఉన్నాయేమో నిర్ధారించుకోవాలి.

మధ్యాహ్నం తిన్న వెంటనే నిద్ర వస్తోందా..? ఇలా చేస్తే చాలు!

ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు

తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలి

హెవీగా తినకుండా, పీచుకు ప్రాధాన్యం ఇవ్వాలి

ఉదయం టిఫిన్ చేసిన తర్వాత ఉద్యోగ, వృత్తి, వ్యాపార జీవితం మొదలవుతుంది. మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత నుంచి కడుపులో ఆకలి అనిపిస్తుంటుంది. దీంతో లంచ్ చేసే సమయం కోసం మనసు ఎదురు చూస్తుంటుంది. తీరా లంచ్ సమయం రాగానే కడుపునిండా తినేస్తాం. ఇక ఆ తర్వాత నుంచి నిద్ర పాట్లు మొదలవుతుంటాయి. కళ్లు మూతలు పడుతుంటాయి. సాధారణంగా ఎక్కువ మందికి ఇలాంటి అనుభవమే ఎదురవుతుంటుంది. అలా కొంత సమయం పాటు నిద్ర వేధిస్తుంటుంది.

తిన్న తర్వాత తిరిగి ఉత్సాహంగా పనిచేసుకునేట్టు ఉండాలి కానీ, ఈ నిద్ర గొడవ ఏంటిరా బాబూ? అని బాధపడే వారుంటారు. తిన్న తర్వాత నిద్ర వస్తుంటే దీన్ని పోస్ట్ ప్రాండియల్ సోమ్నొలెన్స్ అంటారు. అంటే ఫుడ్ కోమాగా దీన్ని చెబుతారు. ఎందుకని ఇది వస్తుంటుంది? దీనికి కారణాన్ని పరిశీలిస్తే శరీరం తిన్న తర్వాత మరింత సెరటోనిన్ ను ఉత్పత్తి చేస్తున్నట్టు పరిశోధనల్లో తేలింది. సెరటోనిన్ అనేది న్యూరోట్రాన్స్ మీటర్. నిద్ర, మూడ్ ను ఇది ప్రభావితం చేస్తుంటుంది. తిన్న తర్వాత ఇలా నిద్ర రావడం అన్నది అనారోగ్యం ఏమీ కాదు. కాకపోతే తిన్న తర్వాత పని చేయాల్సి ఉంటే పెద్ద అడ్డంకిగా మారుతుంది. దీన్ని అధిగమించేందుకు కొన్ని మార్గాలు ఉన్నాయి.

పరిమాణం

లంచ్ లో భాగంగా తీసుకునే ఆహార పరిమాణంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా హెవీగా (అధికంగా) తినకూడదు. సరిపడానే తినాలి. కొంత వెలితిగా తింటే మరీ మంచిది. పనిచేస్తూ అస్సలే తినొద్దు. దీనివల్ల ఎంత తింటున్నామన్నది పట్టింపు ఉండదు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ ను మిస్ చేసుకోవద్దు. ఉదయం ఏమీ తినకపోయినా, మధ్యాహ్నం ఎక్కువగా తినాల్సి వస్తుంది. దాంతో నిద్ర ముంచెత్తుతుంది.

మెనూ

ఆహారంలో భాగంగా ఏమి తింటున్నామనేది కూడా ముఖ్యమే. ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ తో పోలిస్తే ఫ్యాట్ ఎక్కువగా ఉంటే దాన్ని జీర్ణం చేసుకోవడానికి శ్రమ పడాల్సి వస్తుంది. కనుక లంచ్ లో భాగంగా అధిక కొవ్వుతో ఉండే వాటికి దూరంగా ఉండాలి. ఇక అధిక కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారంతోనూ ఇదే సమస్య ఎదురవుతుంది. కనుక పీచుతో కూడిన సమతులాహారం, పండ్లు, కూరగాయలతో కలిపి తీసుకోవాలి.

ముడి ధాన్యాలు మంచివి. పీచుతో ఉన్న వాటి వల్ల తిన్న వెంటనే రక్తంలోకి గ్లూకోజ్ ఒకేసారి విడుదల కాదు. లంచ్ లో భాగంగా షుగర్ తో కూడిన డ్రింక్స్ ను తాగొద్దు. వాటివల్ల కూడా రక్తంలో గ్లూకోజ్ పెరిగిపోతుంది. లంచ్ కు ముందు ఆల్కహాల్ ను సైతం తీసుకోవద్దన్నది నిపుణుల సూచన. లంచ్ ను ఎప్పుడూ బయట తినడం కాకుండా, ఇంటి ఆహారాన్నే తీసుకోవాలి.

రాత్రి నిద్ర

ఇక రాత్రి మంచి నిద్రపోయేలా జీవన చర్యల్లో మార్పు చేసుకుంటే, అప్పుడు కూడా మధ్యాహ్నం తిన్న తర్వాత నిద్ర వచ్చే సమస్య కనిపించదు. రాత్రి నిద్ర మంచిగా పోవడం వల్ల హార్మోన్ల విడుదల చక్కగా ఉంటుంది. జీవక్రియలు చురుగ్గా మారతాయి. దాంతో మధ్యాహ్నం నిద్ర సమస్య ఉండదు. నిద్ర లేమి వల్ల శరీరంలో గ్రెలిన్ పెరిగిపోతుంది. ఈ హార్మోన్ మెదడుకి బాగా ఆకలితో ఉన్నట్టు సంకేతాలు పంపిస్తుంది.

మధుమేహం ఉన్నా అంతే..

ఇక తిన్న వెంటనే నిద్ర కుమ్మేస్తుంటే, ఆహారంలో మార్పులు చేసుకున్న తర్వాత కూడా ఇందులో మార్పు లేకపోతే.. అప్పుడు మధుమేహం ఉందేమో ఓసారి పరీక్షలు చేయించుకోవాలి.

కుషిత కల్లపు యొక్క సొగసైన చీర లుక్ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తుంది

అఖిల్.. నెక్స్ట్ బిగ్ స్క్రీన్ పై దర్శనమిచ్చేదెప్పుడు?

అయ్యగారు.. అదేనండీ టాలీవుడ్ యంగ్ హీరో అఖిల్.. అక్కినేని నాగార్జున వారసుడిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ఇప్పటికే పలు సినిమాల్లో నటించారు. కానీ కెరీర్ లో పెద్ద హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు. రెండేళ్ల కిందట ఏజెంట్ మూవీతో వచ్చి డిజాస్టర్ అందుకున్న అఖిల్.. ఇప్పుడు లెనిన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. రీసెంట్ గా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన అఖిల్.. ఇప్పుడు మళ్ళీ తన అప్ కమింగ్ ప్రాజెక్ట్ లెనిన్ పై ఫోకస్ పెట్టారు. ఇప్పుడు ఆ సినిమా రిలీజ్ డేట్ ఫిక్స్ చేసినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే 80 శాతం షూటింగ్ కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. మరో 20 శాతాన్ని శరవేగంగా పూర్తి చేయాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారట. ఆ వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరపనున్నారని సమాచారం. అయితే ఇప్పుడు లెనిన్ మూవీ.. నవంబర్ 17వ తేదీన వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయనున్నారని టాక్ వినిపిస్తోంది. త్వరలోనే మేకర్స్ అఫిషియల్ గా అనౌన్స్ చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. అప్పుడే ప్రమోషన్స్ కూడా మొదలు పెట్టనున్నారని వినికిడి. అయితే లెనిన్ సినిమా విషయానికొస్తే.. వినరో భాగ్యం విష్ణు కథ ఫేమ్ మురళి కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై యంగ్ ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగ వంశీ నిర్మిస్తున్నారు. నాగార్జున అక్కినేని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ తో సహా భాగస్వామిగా ఉన్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ ను మేకర్స్ రిలీజ్ చేయగా.. ఆడియెన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. అఖిల్.. పూర్తిగా రగ్గ్డ్ లుక్ లో నెవ్వర్ బిఫోర్ అనేలా కనిపించారు. మొదట్లో మైథాలజీని జోడించి గ్లింప్స్ వీడియోను మేకర్స్ కట్ చేయగా.. సినీ ప్రియులతోపాటు అక్కినేని అభిమానుల్లో మంచి బజ్ నెలకొంది.

అయితే గ్లింప్స్ అఖిల్ సరసన యంగ్ బ్యూటీ శ్రీలీల నటిస్తున్నట్టు మేకర్స్ అనౌన్స్ చేసిన సంగతి విదితమే. ఆమెను హాఫ్ శారీలో క్యూట్ గా చూపించారు. కానీ ఇప్పుడు శ్రీలీల బదులు క్రేజీ హీరోయిన్ భాగశ్రీ బోర్సె అఖిల్ కు జోడీగా నటిస్తున్నట్లు సమాచారం. డేట్స్ విషయంలో ఇబ్బంది వస్తుండడంతో భాగ్యశ్రీని సెలెక్ట్ చేసినట్లు తెలుస్తోంది.

ఇప్పటి వరకు శ్రీలీలతో ఎనిమిది రోజుల చిత్రీకరణ మాత్రమే నిర్వహించారు మేకర్స్. ఆ సన్నివేశాలను భాగ్యశ్రీతో తిరిగి చిత్రీకరించాల్సి వచ్చింది. కాస్త డబుల్ వర్క్ అయినా.. నిర్మాణం వేగంగా ముందుకు సాగుతున్నట్లు వినికిడి. దీంతో అఖిల్ సహా మూవీ టీమ్.. లెనిన్ పై ఎంత ఫోకస్ పెట్టారో క్లియర్ గా తెలుస్తోంది. మరి లెనిన్ మూవీతో అఖిల్ ఎలాంటి సక్సెస్ అందుకుం టారో వేచి చూడాలి.

అనన్య పాండే జైపూర్‌లో పునీత్ బాలనా జర్నీని జరుపుకుంది

బ్లాక్ అవుట్ ఫిట్ లో మరింత అందంగా!

మృణాల్ ఠాకూర్.. ప్రముఖ డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటించిన పూర్తి స్థాయి తొలి తెలుగు చిత్రం 'సీతారామం'. ఈ సినిమా కంటే ముందు మహానటి సావిత్రి బయోపిక్ ఆధారంగా వచ్చిన 'మహానటి' సినిమాలో జెమినీ గణేషన్ పాత్ర పోషించిన ఈయన.. ఆ తర్వాత సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సినిమా ద్వారానే తెలుగు ప్రేక్షకులను పలకరించింది మృణాల్ ఠాకూర్. ఇందులో సాంప్రదాయంగా చీరకట్టులో కనిపించి, సీత పాత్రతో అందరి హృదయాలను దోచుకుంది. ఇందులో ఆమె చీరకట్టు బొట్టు అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా తెలుగు సినీ ప్రేక్షకులు కూడా ఈమెను సొంత అమ్మాయిగా ఓన్ చేసేసుకున్నారు.అంతేకాదు పలు చిత్రాలలో అవకాశాలు ఇవ్వాలని అభిమానులు కూడా డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.అలా సీతారామం విజయం సాధించడంతో నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన 'హాయ్ నాన్న' సినిమాలో జోష్ణ పాత్రతో మరొకసారి పలకరించింది. ఈ సినిమాతో కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ తో కలిసి 'ది ఫ్యామిలీ స్టార్' సినిమా చేసింది. కానీ ఈ సినిమా పెద్దగా విజయాన్ని అందించలేదు. ఇప్పుడు అడివి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమా నుండి శృతిహాసన్ తప్పుకోవడంతో ఆ స్థానాన్ని భర్తీ చేసిన మృణాల్ త్వరలోనే ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.ఇదిలా ఉండగా తాజాగా ఈ ముద్దుగుమ్మ ఇంస్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన కొన్ని ఫోటోలు అభిమానులను, ఫాలోవర్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి . అందులో బ్లాక్ ఔట్ఫిట్ లో కనిపించిన ఈమె తన అందంతో అబ్బురపరిచింది. విషయంలోకి వెళ్తే.. ముంబైలోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ (%చీపీూజజ%) లో జరిగిన బ్ల్గారి సెర్పెంటి ఇన్ఫినిటీ ఎగ్జిబిషన్ కి టాలీవుడ్ బాలీవుడ్ అని తేడా లేకుండా చాలామంది నటీమణులు తమ ఫ్యాషన్స్ సెన్స్ తో సందడి చేశారు. అందులో భాగంగానే హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కూడా హాజరయ్యింది.ఇందులో మృణాల్ ఠాకూర్ ఎగ్జిబిషన్లో లీనమై ఆర్ట్ ఇన్స్టాలేషన్ మధ్య అద్భుతమైన నల్లటి ఔట్ఫిట్ లో ఫోటోలకు ఫోజులిచ్చింది.

అంతేకాదు బ్ల్గారి సెర్పెంటి ఇన్ఫినిటీ ఎగ్జిబిషన్ లో అత్యంత చారిత్రాత్మక , ఆధునిక భారతీయ కళలతో పాటు బ్ల్గారి వారసత్వ ఐకానిక్ సర్పెంటి సేకరణను ప్రదర్శించారు . సమకాలీన కళాఖండాల మిశ్రమం, బ్ల్గారి వారసత్వ వస్తువులు, ఉన్నత స్థాయి ఆభరణాలు ఇందులో ప్రదర్శించారు. ఇప్పటికే షాంఘై, సియోల్ లలో విజయవంతమైన ప్రదర్శనలు తర్వాత ముంబైలో ఈ ప్రదర్శన నిర్వహించడం గమనార్హం. అంతేకాదు ఈ ప్రదర్శన నిర్వహిస్తున్న మూడవ నగరంగా ముంబై నిలిచింది.

ఈ ఈవెంట్ లో సందడి చేసిన మృణాల్ ఠాకూర్ బ్లాక్ అవుట్ ఫిట్ లో దర్శనం ఇవ్వడమే కాకుండా బ్ల్గారి వారసత్వ ఆభరణాలను ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం ఆ ఫోటోలనే ఆమె ఇప్పుడు ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేయడంతో ఈ ఫోటోలు కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.